




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

మంగళవారం | 1 జులై 2025 | పేజీలు 8






# రైతు ప్రయోజనాలే కూటమి ఆశయం

- రైతుకు కష్టం తెలిసిన కూటమి ప్రభుత్వం
- పంగులూరు, ఇంకొల్లు, పర్చూరులో నూతన కేంద్రాలు
- రైతులకు అందుబాటులో మరిన్ని కొనుగోలు కేంద్రాలు
- చివర రైతు వరకు కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వానిదే
- బర్లీ కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో మంత్రులు పార్థసారథి, గొట్టిపాటి, ఎమ్మెల్యే ఏలూరి







ఇంకొల్లు, పంగులూరు, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలో మూడు బ్లాక్ బర్లీ కొనుగోలు కేంద్రాలను మంత్రి పార్థసారథి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావులతో కలిసి రిబ్బన్ కత్తిరించి సోమవారం ప్రారంభించారు. జె.పంగులూరు మండలం జె.పంగులూరు గ్రామంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో ఒక కేంద్రం ప్రారంభించగా, ఇంకొల్లు మార్కెట్ యార్డులో మరొక కేంద్రం ఏర్పాటు చేశారు. పర్చూరు మండలం వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాములో ఒక కొనుగోలు కేంద్రాన్ని మంత్రి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. రైతులతో ముఖాముఖిగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బ్లాక్ బర్లీ పొగాకు చివరి ఆకు వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. రైతులంతా ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.

**రైతులకు వెన్నుదన్నుగా ప్రభుత్వం: మంత్రి పార్థసారధి**

రైతులకు ఏ సమస్య వచ్చినా

మిగతా 3లో

### కూటమి పథకాలు, అభివృద్ధిని

# ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**'సుపరిపాలనకు తొలి అడుగు'తో ఇంటింటికి తెదేపా**

**పార్టీ శ్రేణులకు మంత్రి అనగాని సత్యప్రసాద్ దిశానిర్దేశం**

రేపల్లె, మేజర్‌న్యూస్: సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా కూటమి సర్కార్ ఏడాది కాలం పూర్తి చేసుకుంది. ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో జూలై 2 నుంచి ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రజల వద్దకు వెళ్లి ఏడాది కాలంలో చేసిన మంచి పనులను వివరించి, ప్రజల ఆశయాలు, ఆకాంక్షలు తెలుసుకొని పార్టీ అధినాయకత్వానికి తెలియజేయాలని సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ సామాజిక పింఛన్లను రూ. 3 వేలు నుండి రూ.4 వేలకు పెంచామని

మిగతా 3లో






## భూసేకరణ పూర్తిచేసి నివేశన స్థలాలిస్తాం: మంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి, మేజర్‌న్యూస్: విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను చిలకలూరిపేటలోని ఆయన క్యాంపు కార్యాలయంలో అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామస్తులు సోమవారం కలిశారు. గుండ్లకమ్మ ప్రాజెక్ట్ ముంపు గ్రామాలలో ఒకటైన తమ గ్రామంలోని ఎస్సీ కాలనీ వాసులకు నివేశన స్థలాలు మంజూరు చేయాలని మంత్రికి వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన మంత్రి ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌తో మాట్లాడి, భూసేకరణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు, గ్రామస్తులు ఉన్నారు.

# ప్రభుత్వం చేసిన సంక్షేమాన్ని వివరిద్దాం

**'సుపరిపాలనలో తొలి అడుగు'తో ఇంటింటికి**

**మంత్రి గొట్టిపాటి పర్యటనను విజయవంతం చేయాలి**

**గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి**

గిద్దలూరు, మేజర్‌న్యూస్: సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు తెలియజేయాలని గిద్దలూరు ఎమ్మెల్యే ముతుముల అశోక్‌రెడ్డి శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆరు మండలాల ముఖ్యనాయకులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమాన్ని వివరించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. జూలై 2న ప్రారంభం కానున్న ఈ కార్యక్రమంలో ప్రతి తెలుగుదేశం కార్యకర్త పాల్గొనాలని, ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేసిన మంచిని తెలియజేయాలన్నారు. అదే విధంగా ప్రతిపక్ష పార్టీ చేసే తప్పుడు ప్రచారాలను కూడా తిప్పి కొట్టాలన్నారు. అదే విధంగా జూలై 4న రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ గిద్దలూరు నియోజకవర్గంలోని రాచర్ల, కొమరోలు, కంభం మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా కంభం పట్టణంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేసిన సంక్షేమాన్ని ప్రజలకు తెలుపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి



మిగతా 3లో



## అర్హులందరికి 'తల్లికి వందనం'

**పెండింగ్‌లో ఉన్న ఈ-కెవైసి పూర్తి చేసుకోవాలి**

**'పి-4' పథకంలో బంగారు కుటుంబాల అవసరాలను గుర్తించాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అన్సారియా అధికారులకు ఆదేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం పథకంలో భాగంగా పెండింగ్ ఈ-కేవైసీ మంగళవారం సాయంత్రంలోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. సోమవారం ప్రకాశం భవనం నుంచి ఎంపీడీవోలతో ఆమె

మిగతా 3లో

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల




## పేదలకు బియ్యం వితరణ

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఫౌండేషన్ ద్వారా పేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలియజేశారు అధ్యక్షుడు శివాజీ రాజు. బాపట్ల పట్టణం వెంగల్ విహార్ కాలనీలో 11 మంది నిరుపేద కుటుంబాలకు 10 కేజీల బియ్యం వితరణ చేశారు శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ సభ్యులు. ఈ సందర్భంగా అధ్యక్షులు శివాజీ రాజు మాట్లాడుతూ మా వంతు సహాయం గా బియ్యం నిత్యవసర సరుకులు దుప్పట్లు అనారోగ్య బాధితులకు ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మం తెన పృథ్వీరాజు, మంతెన అంజిరాజు, మంతెన హర్షవర్ధన్ రాజు, మంతెన సతీష్ కుమార్, పెనుమెత్స దేవేంద్ర రాజు, డాక్టర్ హనుమంతరావు నాయుడు, పెను మెత్స మల్లికార్జున్ రాజు, కృష్ణ కాంత్, భాగ్యరాజు, వీరాంజనేయులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించండి

సూర్య ప్రతినిధి బాపట్ల: జిల్లాలోని ప్రైవేటు పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న జర్నలిస్ట్ పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ కల్పించాలని సోమవారం మీకోసం ప్రజా సమస్య పరిష్కార వేదికలో బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు పిజిఆర్ఎస్ నిర్వహిస్తున్న డి ఆర్ వో గంగాధర్ గౌడ్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీతభత్యాలు లేకుండా మీడియా రంగంలో పనిచేస్తున్న మా పిల్లలకు గత ప్రభుత్వాలు అమలు చేసిన రాయితీ 50 శాతం ఈ ప్రభుత్వంలో కూడా అమలు చేసి ఉత్తర్వులు జారీ చేయాలని అర్జీ సమర్పించామని తెలిపారు. డిఆర్ఓ మీడియా మిత్రులకు సానుకూలంగా స్పందించి డీఈవో పురుషోత్తం కు రాయితీ కల్పించాలని ఆదేశాలు జారీ చేశారని తెలియజేశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి బాపట్ల జిల్లా కలెక్టర్ కు డిఆర్ఓ గంగాధర్ గౌడ్ కు డీఈఓ పురుషోత్తంకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్, బుర్ర ఆంజనేయులు, విన్నకోట శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



## డివిజన స్థాయి కార్యాలయాలు ఏర్పాటు చేయండి

రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె డివిజన్ ఏర్పడి మూడు సంవత్సరాలు గడుస్తున్న నేటి వరకు కూడా డివిజన్ స్థాయి ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని పట్టణ ఆదర్శ వేదిక కన్వీనర్ య డ్లపల్లి కిషోర్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ డివిజనల్ అధికారిని రామలక్ష్మికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యడ్లపల్లి మాట్లాడుతూ రేపల్లె కు డివిజన్ స్థాయి ప్రభుత్వం ఇచ్చినప్పటికీ ప్రస్తుత వరకు కూడా ప్రభుత్వ కార్యాలయాలు గాని యువజన స్థాయికి తగ్గట్టు పట్టణాన్ని ఆధునికరించడం గాని చేయకపోవడం బాధాకరం అన్నారు అధికారులు ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా రేపల్లె డివిజన్ గుర్తించి అందుకు తగ్గ వసతులను డివిజన్ స్థాయి కార్యాలయాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లూరి సాయి కృష్ణమాచార్యులు, బివి మోహన్ రావు, కొడాలి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన మాధవ్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు పిడతల రమేశ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పిడతల సరస్వతి నూతనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారతీయ జనతా పార్టీ నుండి అధ్యక్షులుగా ఎన్నికైన పివి ఎన్ మాధవ్‌కి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రతి అర్జీ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి: డిఆర్ఓ





సూర్యా ప్రతినిధి బాపట్ల: పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు చేసిన ప్రతి అర్జీదారుని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్ అధికారులకు తెలిపారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని పి. జి. ఆర్. ఎస్. హాలులో డిఆర్ఓ అధ్యక్షతన జరిగింది. పి.జి.ఆర్.ఎస్. పోర్టల్ లో పెండింగ్ లో ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించాలన్నారు. పోర్టల్ లో 50 అర్జీలను ఇంత వరకు సంబందిత అధికారులు చూసియుండలేదని ఆయన అసహనం వ్యక్తపరిచారు. సంబందిత శాఖాధికారులకు నోటీసులు జారీ చేయాలన్నారు. పరిష్కరించిన అర్జీల పై సమగ్రంగా ఆడిటింగ్ చేయాలన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు లిఖితపూర్వకంగా అధికారులకు వినతిపత్రాలను అందించారు. మా సమస్యలు పరిష్కరించాలంటూ అభ్యర్థించారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే పరిష్కరిస్తామని జిల్లా రెవెన్యూ అధికారి హామీ ఇచ్చారు. గడువులోగా అర్జీలు పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఐదు సంవత్సరాల వయసు నిండిన ప్రతి పిల్లవా ఓడిని పాఠశాలలో జెర్చేవిధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర గౌడ్ అధికారులకు తెలిపారు. అంగన్వాడి కేంద్రాల లో పిల్లల వివరాల మేరకు జిల్లాలో 3,371 మంది ఐదు సంవత్సరాల వయసు నిండిన పిల్లలు ఉన్నారని, వారికి సంబంధించి వారి తల్లిదండ్రుల పేర్లను ఫోన్ నెంబర్లను సేకరించినట్లు ఆయన తెలియజేశారు. జిల్లాలో ఐసిడిఎస్, ఎస్సీ, ఎస్టీ, బిసి,రెవెన్యూ డివిజన్ అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు సమన్వయంతో పని చేస్తూ ఈ పిల్లలందరినీ పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ. పి.డి. శ్రీనివాసరావు రావు, సర్వ శిక్ష అభియాన్ అధికారి నాగిరెడ్డి,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాయప్రోలుకు నివాళులర్పించిన ఫోరం ఫర్ బెటర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: తన అద్భుతమైన దేశభక్తి కవిత్వంతో ప్రజలను జాగృతం చేసిన మహాకవి రాయప్రోలు సుబ్బారావు అని అన్నారు ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు. రాయప్రోలు సుబ్బారావు 41 వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో పురపాలక ఉన్నత పాఠశాలలో గల ఆయన విగ్రహానికి విద్యార్థులు అధ్యాపకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ ఏ దేశమేగినా ఎందు కాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని అంటూ నినదించిన ఆంధ్రుడు మహాకవి రాయప్రోలు సుబ్బారావు అని అన్నారు. తన అద్భుతమైన దేశభక్తి కవిత్వంతో ప్రజలను జాగృతం చేశారని తెలుగు జాతి భాష సంస్కృతి ఆయనకు వల్లమాలిన అభిమానం తెలుగు తల్లి అనే భావనకు ఆయనే ప్రాణం పోశారని ఆంధ్రప్రదేశ్ ను తెలుగు తల్లి పుట్టినిల్లుగా తీర్చిదిద్దారని తన ప్రబోధ కవిత్వంతో ఆంధ్రులలో ఐక్యత తెచ్చారని ఆంధ్ర కవిత్వం పై అధునాతన ముద్ర వేసిన వారిలో రాయప్రోలు అగ్రగన్యులని అమలిన శృంగార భావనకు శ్రీకారం చుట్టారని నవ కవిత్వ ప్రవక్తగా అభినవ నన్నయగా ఖ్యాతి గడించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజశ్రీ, ఉపాధ్యాయురాలు ఆదే బుజ్జి, వ్యాయామ ఉపాధ్యాయులు కత్తి శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మలేరియా నిర్మూలనకు ఆరోగ్య సూత్రాలను పాటించాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మలేరియా వ్యాధి నిర్మూలనకు త్రికరణ శుద్ధితో ఆరోగ్య సూత్రాలను పాటించాలని అన్నారు ఠి. పట్టణ హెల్త్ సూపర్వైజర్ జూగుంట రాంబాబు. బాపట్ల పురపాలక ఉన్నత పాఠ శాలలో మలేరియా నివారణ మహోత్స వాల ముగింపు కార్యక్రమం పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయురాలు బోకినాల రాజశ్రీ అధ్యక్షతన విద్యార్థిని విద్యార్థులకు మలేరియా వ్యాధి నివారణ కార్యక్రమం పై అవగాహన కల్పించారు. పట్టణ హెల్త్ సూపర్వైజర్ రాం బాబు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ కీటక జనత వ్యాధి మలేరియా వ్యాధి ప్లాస్మోడియం ప్రోటోజోవన్ పరార్న జీవిని కలిగిన దోమ మానవుని పుట్టుట వలన మాత్రమే ఒకరి నుండి మరొకరికి మలేరియా వ్యాధి సోకును అని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ తోమకాటు నుండి రక్షణ పొందాలని జ్వరము వలన మలేరియా వ్యాధి లక్షణాలు గుర్తించటం జరుగుతుందని ఈ లక్షణాలు ఉన్నవారు అంత పరీక్షలు చేయించుకోవాలి అని నిర్ధారణ జరిగాక క్లోరోక్విన్ మాత్రల ద్వారా నివారించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు సిబ్బంది సచివాలయం ఆరోగ్య కార్యకర్త ఆశా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు. అనంతరం 14వ వార్డు అక్బర్ పేట లో పిడిపి వర్క్ జ్వరాలపై సర్వే నిర్వహించారు.

## శక్తి యాప్ ద్వారా తక్షణ పోలీసు సాయం



నగరం, మేజర్‌న్యూస్: మొబైల్ ఫోన్లలో శక్తి యాప్ ఉంటే అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల నుంచి సహాయం పొందవచ్చని ఎస్ఐ భార్గవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన నగరం బాలయేసు ఇంగ్లీషు మీడియం హైస్కూలు విద్యార్థులకు శక్తి యాప్ వల్ల ప్రయోజనాలు వివరిస్తూ, వారిని చైతన్య పర్చారు. ఆపద సమయంలో మొబైల్‌ను షేక్ చేస్తే ఫిర్యాదు చేసినట్లేనన్నారు. తద్వారా పోలీసులకు సమాచారం వెళ్ళిన ఆపదలో ఉన్న వారిని రక్షించేందుకు పోలీసులు ప్రయత్నిస్తారన్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందని మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలకు ఈ యాప్ ఎంతో ఉపయోగ పడుతుందని భార్గవ్ తెలిపారు. కార్యక్రమంలో శక్తి బృందం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## పిజిఆర్ఎస్ నిర్వహించిన ఎస్పీ

సూర్యా ప్రతినిధి బాపట్ల: చట్ట పరిధిలో విచారించి అర్జీలు పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఫిర్యాదీదారులకు భరోసా కల్పించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీ దారులు వారి వివిధ సమస్యలను స్వయంగా జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు. వారి సమస్యలను విని, వారు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్దిష్ట గడువులోగ పరిష్కరించి, బాధితులకు న్యాయం చెయ్యాలని ఎస్పీ ఆదేశించారు. అర్జీలను చట్టపరిధిలో విచారించి పరిష్కరిస్తామని బాధితులకు భరోసా కల్పించారు. సోమవారం నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్తి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీ మోసాలు, ఇతర పలు సమస్యలతో 49 మంది ఫిర్యాది దారులు అర్జీలు ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్పి జగదీష్ నాయక్, పి.జి.ఆర్.ఎస్ ఇంచార్జ్ సీఐ ఉప్పు శ్రీనివాసరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## రహదారిలో ఉన్న ఆక్రమణలు తొలగింపు

నగరం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నగరం మెయిన్ సెంటర్లో రోడ్డు మార్జిన్లను ఆక్రమించి చిరు వ్యాపారాలు చేస్తున్న వారిని స్థానిక పోలీసులు సోమవారం ఖాళీ చేయించారు. రహదారి మార్జిన్‌లో వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిని ఎస్ఐ భార్గవ్ కొంచెం వెనుకకు జరిపించి ఊపిరి పీల్చుకున్నారు. రేపల్లె-బాపట్లలోని రహదారిలో ఉన్న ఆక్రమణలు మాత్రమే తొలగించారు. చెరుకుపల్లి-రేపల్లె రహదారిలో ఆక్రమణలు తొలగించకపోవటం, మరి ముఖ్యంగా కూడలి ప్రాంతం తీవ్రమలుపు వున్నందున చిరు వ్యాపారులు అక్కడే తిష్టవేసి, తరచూ ప్రమాదాలకు కారణమైన వ్యాపారులను తొలగించకపోవటం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మెయిన్ సెంటర్ అన్ని వైపుల ఖాళీ చేయిస్తేనే ట్రాఫిక్‌కు ఎలాంటి సమస్య ఉండదని, ప్రమాదాలు నివారించవచ్చుని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## అర్హులందరికి 'తల్లికి వందనం'

**మొదటి పేజీ తరువాయి** వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులందరికీ ఈ పథకం కింద ప్రయోజనం దక్కడమే లక్ష్యంగా ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ఈ దృష్ట్యా సత్వరమే పెండింగ్ ఈ-కేవైసీ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సచివాలయ సిబ్బంది బదిలీ అయ్యే జూలై 5 లోపు సిటిజన్ ఈ-కేవైసీ కూడా పూర్తి చేయాలని చెప్పారు. ఎంపిడివోలు ఈ ప్రక్రియను సమగ్రంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. పీ-4 పథకంలో భాగంగా బంగారు కుటుంబాల అవసరాలను గుర్తించాలని, అదే సమయంలో వీటికి అండగా నిలిచేలా మార్గదర్శకులను కూడా గుర్తించాలని ఆమె చెప్పారు. వర్షాల దృష్ట్యా గ్రామాల్లో పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ట్రై సైకిళ్ళు, తోపుడు బండ్లు, ఓవర్ హెడ్ మంచినీటి ట్యాంకులను శుభ్రం చేసేందుకు నిచ్చెనలను స్థానిక ఫండ్స్ నుంచే నమకూర్చుకోవాలని చెప్పారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా



వ్యవసాయ అనుబంధ పనులకు అధిక ప్రాధాన్యం ఇచ్చి చేపట్టాలని చెప్పారు. ఫారం పాండ్స్, ఫిషింగ్ పాండ్స్, కంపోస్టు పిట్స్ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. డ్వామా ఆధ్వర్యంలో హార్టికల్చర్ ప్లాంటేషనుకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నందున జూలై 8వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా పదివేల ఎకరాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు జూలై నెలలో ఉపాధి హామీ పథకం కింద 20 లక్షల పని దినాలు కల్పించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఈ దిశగా కార్మికులను మొబిలైజ్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో చిరంజీవి, డ్వామా పి.డి జోసఫ్ కుమార్, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



ఒంగోలులోని దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు డోలా అనంతలక్ష్మి, సిహెచ్ వెంకటేశ్వర్లు, సిహెచ్ వరలక్ష్మిల ఉద్యోగ విరమణ సోమవారం జరిగింది. కార్యక్రమానికి మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

## కూటమి పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**మొదటి పేజీ తరువాయి** గుర్తుచేశారు. ఒకటవ తరగతి నుండి ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులకు కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం పథకం ద్వారా ఆర్థిక సాయం అందించామన్నారు. దీపం పథకం కింద మహిళలకు సంవత్సరానికి ఉచితంగా మూడు సిలిండర్లు, అన్న క్యాంటీన్ల ఏర్పాటు, మత్స్యకార భరోసా రూ.20 వేలు అందించామన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు, ఆగస్టు నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేస్తున్నట్లు చెప్పారు. పేదరికం నిర్మూలనకు రాష్ట్రంలో పి ఫోర్ పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ద్వారా శిక్షణ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు కార్పొరేషన్ ద్వారా అర్హత కలిగిన నిరుద్యోగులకు స్వయం ఉపాధి ఏర్పాటుకు ప్రత్యేక రుణాలు ఇస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అన్ని అమలు చేసి ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల ఆదరాభిమానాలు పొందే విధంగా సంక్షేమ పాలన కూటమి సర్కార్ అందజేస్తుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు ప్రజలకు అవసరమైన రేషన్ కార్డు పింఛన్లు తల్లికి వందనం అర్హత కలిగిన వారికి నివేసిన స్థలాలు తదితర అంశాలను ప్రజల నుండి స్వీకరించి తెలియజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం చేసిన సంక్షేమాన్ని వివరిద్దాం

**మొదటి పేజీ తరువాయి** శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని మంత్రికి ఘన స్వాగతం పలికి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు, సొసైటీ బ్యాంకు చైర్మన్లు, క్లస్టర్, యూనిట్, ఇంచార్జులు, మండల నాయకులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.







## రైతు ప్రయోజనాలే కూటమి ఆశయం

**మొదటి పేజీ తరువాయి** నేనున్నానంటూ వారి పక్షాన నిలిచి కూటమి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తుందని మంత్రి పార్థసారథి చెప్పారు. రాష్ట్రం అభివృద్ధి పట్టాలు ఎక్కించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. బ్లాక్ బర్లీ పొగాకు పండించాలని రైతులపై ఒత్తిడి చేసిన కంపెనీలు పంట చేతికి రాగానే చేతులెత్తేశారన్నారు. ఇబ్బందుల్లో ఉన్న రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. పొగాకు సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి ప్రభుత్వమే కొనుగోలు చేసేలా జిల్లాలోని ప్రజా ప్రతినిధులు కృషి చేశారన్నారు. పొగాకు కొనుగోలులో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, మంత్రి గొట్టిపాటి చొరవ అమోఘం అన్నారు. రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా పొగాకు పంటను కొనుగోలు చేస్తుందన్నారు. ప్రభుత్వం నిర్ణయాలు చాలా బాగున్నాయని ఆయన కితాబిచ్చారు. రైతులకు ఏ సమస్య వచ్చినా ప్రభుత్వం అందుబాటులోనే ఉందని ఆయన చెప్పారు. రూ.1637 కోట్ల బకాయిలను ప్రభుత్వం చెల్లించిందన్నారు. రూ.13,800 కోట్ల విలువైన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు చేసిందన్నారు.

**ప్రతి ఆకు కొనుగోలు చేస్తాం: మంత్రి గొట్టిపాటి**

రైతుల ఇబ్బందులను తొలగించడానికే బ్లాక్ బర్లీ పొగాకును ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. మార్టూరు, కొరిశపాడు ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి విన్నవించగానే ఆమోదం తెలిపారన్నారు. పొగాకు కొనుగోలు చేయడానికి రూ.270కోట్లను ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. రైతుల నుంచి ప్రతి ఆకును ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. బ్లాక్ బర్లీ పొగాకును మూడు గ్రేడ్ లుగా విభజించి, ఏ-గ్రేడ్ రకం పొగాకు క్వింటాకు రూ.12,000ధర నిర్ణయించిందన్నారు. బి-గ్రేడ్ రకం పొగాకు రూ.9,000లు, సి-గ్రేడ్ రకం క్వింటా పొగాకు రూ.6,000లు ధరను ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ప్రతిరోజు ఒక కొనుగోలు కేంద్రంలో 20 మంది రైతులు నుంచి బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు చేయడానికి సన్నాహాలు చేసిందన్నారు. ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న, శనగ పంటలు సాగు చేయాలన్నారు. రైతులు మరోసారి మోసపోవద్దని ఆయన సూచించారు.

**రైతు సంక్షేమమే లక్ష్యంగా కృషి: ఎమ్మెల్యే ఏలూరి**

రైతుల పక్షాన బాధ్యతతో ప్రభుత్వం వ్యవహరిస్తుందని, ప్రభుత్వమే పొగాకు కొనుగోలు చేయడం సాహసోపేతమైన నిర్ణయమని శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు చెప్పారు. ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించి, కొనుగోలుకు రంగ ప్రవేశం చేసిందన్నారు. 48 గంటల్లోనే రైతుల ఖాతాలలోకి డబ్బులు వేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. విదేశీ మారక ద్రవ్యం అత్యధికంగా కల్పించిన బ్లాక్ బర్లీ పొగాకు రైతులు ఇప్పుడు కష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. పారదర్శకంగా పొగాకును ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. 20 శాతానికి మించి తేమ ఉండరాదన్నారు. ప్రతిరోజు 3000 క్వింటాళ్ల పొగాకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. పూర్తిస్థాయిలో అన్ని కొనుగోలు కేంద్రాలను అందుబాటులో తీసుకొస్తామన్నారు. రైతులెవరు అధైర్య పడవద్దు అని ఎమ్మెల్యే ఏలూరి సూచించారు. చివరి రైతు వరకు పొగ కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని వెల్లడించారు. రైతుల నుంచి పూర్తిగా పొగాకు కొనుగోలు ముగిసే వరకు కొనుగోలు కేంద్రాలు కొనసాగుతాయని, రైతులెవరు ఆందోళన చెందనవసరం లేదన్నారు. ఏ రైతుకు కష్టం రానివ్వమన్నారు. రైతు బిడ్డగా ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయం చిరస్మరణీయమన్నారు.

**ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గుచూపాలి: కలెక్టర్**

రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయంతోనే పొగాకు రైతులు సమస్యల నుంచి గట్టెక్కుతున్నారని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పొగాకు రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలన్నారు. కంపెనీల మాటలు విని రైతులు మోసపోవద్దన్నారు. గతేడాది బ్లాక్ బర్లీ పొగాకు మంచి ధర రాగానే నిరుద్యోగుల సైతం విస్తారంగా 65 వేల ఎకరాల్లో పంటలుసాగు చేశారన్నారు. అనుమతి కంటే అత్యధికంగా పంటల సాగు చేయడం, అంతర్జాతీయ మార్కెట్ లో ధరలు తగ్గడంతోనే సమస్య వచ్చిందన్నారు. రైతుల సమస్యకు పరిష్కారం చూపుతూ రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా కొనుగోలు ప్రారంభించిందన్నారు. బాపట్ల జిల్లా 12 మండలాల్లో పంటల సాగు చేయగా వాటిని కొనుగోలు చేయడానికి 18 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. చిట్టచివరి రైతు నుంచి పొగాకు కొనుగోలు చేస్తామన్నారు. ఇప్పుడు వరకు 342 మంది రైతుల నుంచి రూ.మూడు కోట్ల విలువైన 342 టన్నులు బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు చేసినట్లు వివరించారు. వెంటనే రైతుల బ్యాంకు ఖాతాలో డబ్బులు జమా అవుతాయన్నారు. ప్రతిరోజు 30 టన్నులు పొగాకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సీఎం యాప్‌లో నమోదు చేసుకున్న వారు, వారికి కేటాయించిన తేదీల్లోనే పొగాకు కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ విజయ్‌కుమార్, మార్క్‌ఫెడ్ ఏడి కరుణశ్రీ,బాపట్ల, చీరాల ఆర్డీవోలు పి గ్లోరియా, చంద్రశేఖర్, మార్కెటింగ్ శాఖ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.







# కెఎస్‌బి రెస్టారెంట్ ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి

అద్దంకి,మేజర్‌న్యూస్: అద్దంకి – దర్శి రహదారిలోని గుండ్లకమ్మ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన కే ఎస్ బి రెస్టారెంట్ ను మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం ఉదయం ప్రారంభించారు. అద్దంకి పట్టణానికి చెందిన కోనేటి శేఖర్ బాబు నూతనంగా రెస్టారెంట్ ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి గొట్టిపాటి రవికుమార్ రెస్టారెంట్ ప్రారంభించి అనంతరం పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. కాలువకట్ట బాదితుల పునరవాసకాలనీ వద్ద మౌళిక సదుపాయాలు కల్పించాలి. అద్దంకి మినీ బైపాస్ నిర్మాణం విస్తరణ అంశానికి అధిక ప్రాధాన్యతను ఇస్తూ కాలువకట్ట బాదితుల పునరవాస కాలనీ వద్ద మౌళిక సదుపాయాలు కల్పించాలనీ తహసీల్దార్ జీ శ్రీ చరణ్,మున్సిపల్ కమిషనర్ రవీంద్ర కు పలు సూచనలు





చేశారు. ప్రస్తుతం మినీబైపాస్ నిర్మాణం రామ్ నగర్ నుంచి రేణంగివరం రహదారి వరకు వీటి విధానంలో చేపట్టామన్నారు. అయితే దీనికి అదనంగా రేణంగివరం రోడ్డు నుంచి శింగరకొండ అభయాంజనేయస్వామి విగ్రహం వరకు గల దూరం, ప్రభుత్వ భూమి ఎంత, భూసేకరణ ఎంత చేపట్టాలి, దీనికి అయ్యే ఖర్చు తదితర అంశాలపై దృష్టి సారించాలన్నారు. అలాగే మినీ బైపాస్ నిర్మాణంలో నివాసాలు కోల్పోతున్న కాలువకట్టి బాదితులకు శింగరకొండపాలెం సమీపంలోని అద్దంకి కొండ వద్ద చేపట్టిన నివేశన స్థలాల వద్ద మౌళిక సదుపాయాలను రెండు నెలల్లో పూర్తయ్యేలా చూడాలన్నారు. బెంగళూరు-కడప-విజయవాడ రహదారి నిర్మాణంలో భూపరిహారం ఇవ్వకుండా రహదారి నిర్మిస్తున్నారని దక్షిణ అద్దంకికి చెందిన విశ్రాంత బ్యాంక్ మేనేజరు రావూరి రంగయ్య మంత్రి దృష్టికి తెచ్చారు. తక్షణం సంబ ంధిత గుత్తేదారుతో మాట్లాడి, తక్షణం పరిహారం చెల్లించేలా చూడాలని తహసీ ల్దార్‌కు మంత్రి సూచించారు. మంత్రి వెంట తెదేపా, జనసేన, భాజపా నేతలు పాల్గొన్నారు.



## ముంపు గ్రామస్తుల సమస్యలు పరిష్కరించండి

అద్దంకి, మేజర్‌న్యూస్: గుండ్లకమ్మ ప్రాజెక్ట్ ముంపు గ్రామాలలో ఒకటైన మండలంలోని మణికేశ్వరం గ్రామస్తులు సోమవారం విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను ఆయన క్యాంపు కార్యాలయం చిలకలూరిపేటలో కలిశారు. తమ గ్రామంలోని ఎస్సీ కాలనీ వాసులకు నివేశన స్థలాలు మంజూరు చేయాలని మంత్రికి వినతి పత్రం అందజేశారు. దీనిపై స్పందించిన మంత్రి ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తో మాట్లాడి, భూసేకరణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేత కరిముల్లా, గ్రామస్తులు ఉన్నారు.



## పట్టణ అభివృద్ధికి కృషి చేయాలి

**- ఎమ్మెల్యే ముత్తుముల**

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు పట్టణ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. గిద్దలూరు మున్సిపల్ కార్యాలయంలో సోమవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పట్టణంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రవేశపెట్టిన అజెండాలోని అంశాలను పరిశీలించి ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తుందని, నగరంలో పరిశుభ్రత, త్రాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రక్తదానంతో ప్రాణదాతలుగా నిలవండి

కనిగిరి, మేజర్‌న్యూస్: మేఘా ఇంజనీరింగ్ లిమిటెడ్ ఎండి పీవీ కృష్ణారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని, జననీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో అమరావతి గ్రౌండ్స్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. రక్తదానం ద్వారా అనేకమందికి ప్రాణవాయువు లభిస్తుందని, ప్రతి ఒక్కరూ రక్తదానంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరంలో 100 మంది పాల్గొనగా 90 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మేఘా జనరల్ మేనేజర్ వెంకన్న, రమేష్, ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాస్, జిల్లా షీప్ సొసైటీ అధ్యక్షులు తోడేటి గోపి, నాయకులు బాబ్బూరి రమేష్, మన్నం సుబ్బ య్య, చెన్నయ్య, రవి, ఇతర సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.




## వినతులు స్వీకరించిన మంత్రి డాక్టర్ స్వామి

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పునాయుడుపాలెం గ్రామంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి క్యాంపు కార్యాలయంలో సోమవారం మంత్రి డాక్టర్ స్వామి ప్రజల నుండి వినతులను స్వీకరించారు. కొండేపి నియోజకవర్గంలోని పలు గ్రామాలు నుండి వచ్చిన నాయకులు, ప్రజలు పలు వినతులను మంత్రి డాక్టర్ స్వామికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ స్వామి మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం కొరకు తన వంతు కృషి చేసి నియోజకవర్గ ప్రజల క్షేమమే ధ్యేయంగా పని చేస్తానని మంత్రి డాక్టర్ స్వామి నియోజవర్గ ప్రజలకు తెలిపారు.



## శ్రీ విజేత స్టోర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ నాయకుడు కె.వరుణ్ సాయి ఆహ్వానం మేరకు విజేత జనరల్ స్టోర్‌ను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి నిర్వాహకులు ఘన స్వాగతం పలికి గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాణ్యమైన ఉత్పత్తులను ప్రజలకు అం దించాలని, వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆయన కోరారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## పండ్ల తోటల రైతులు సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: జాతీయ ఉపాధిహామీ పథకం కింద పండ్లతోటలు వేసుకునే రైతులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశం సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిపథకం కింద ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలకు సంభందించి కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధిపథకం పండ్లతోటల పెంపకంపై గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించాలని ఉపాధి సిబ్బందికి నాయకులకు సూచించారు. ఈసందర్భంగా ఏపీఓ శ్రీనివాసనాయక్ బత్తాయి, నిమ్మ, దానిమ్మ, మామిడి, జామ, డ్రాగన్ ఫ్రూట్ తదితర ఉద్యాన పంటలఅదేవిధంగా దరఖాస్తు చేసుకునే రైతులు జాబ్ కార్డు కలిగి ఉండాలని, ఐదు ఎకరాలలోపు భూమి ఉండి నీటివసతి ఉండాలని అదేవిధంగా చిన్న,సన్నకారు రైతు ధ్రువీకరణ పత్రాలు,భూమి పాస్ బుక్, ఆడంగల్ తీసుకుని గ్రామానికి చెందిన ఉపాధి క్షేత్రసహాయకుడు లేదా ఏపీఓను సంప్రదించి దరఖాస్తు ఇవ్వాలని అదేవిధంగా ప్రభుత్వం మూడు సంవత్సరాలు పంటలకు ఉపాధిపథకం కింద నగదు చెల్లిస్తున్నట్లు ఏపీఓ తెలిపారు.



ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, మండల స్పెషలాఫీసర్, డిఎల్ డిఓ కె.శ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్, ఎంపిడిఒ బ్రహ్మయ్య, ఏపీఓ శ్రీనివాసనాయక్, మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, జిల్లా షీప్ సొసైటీ అధ్యక్షుడు తోడేటి గోపి, సర్పంచులు బత్తుల కృష్ణకుమారి రమణయ్య, కామనబోయిన రమణమ్మ వెంకటస్వామి, శ్రీరాంపద్మావతి, ముప్పాళ్ల శ్యామల, కొండూరు కొండయ్య, నాయకులు యన్.సి.మాలకొండయ్య, బొట్లబ్బూరి రమేష్, దాసరి మల్లికార్జున, జె.లక్ష్మీదేవి, చెరుకుపల్లె వెంకటరెడ్డి, కె.యేసురత్నం, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, రేనాటి వెంకటేశ్వర్లు, డాక్టర్ షేక్ అక్బర్, పలువురు అధికారులు, మండల నాయకులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.





## ఘనంగా సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి పూజలు

బాపట్ల, మేజర్‌న్యూస్: అత్యంత వైభవంగా శ్రీ సుబ్రహ్మణ్య స్వామి కావడి సేవా మహోత్సవం, అభిషేకం పుష్పయాగం సర్పసూక్త హోమము జరిగాయి. బాపట్ల కోన కళాక్షేత్రం లో శ్రీ లలితా త్రిపుర సుందరీ పీఠం ఆధ్వర్యంలో సోమవారం ఉదయం కావడి సేవా మహోత్సవం పుర వీధులలో వందలాది భక్తుల నడుమ నేత్ర పర్వంగా జరిగింది.నెమలికంటి హనుమంతరావు సారథ్యంలో పండిత ముత్తేవి శ్రీనివాస శశికాంత్ యాజ్ఞీక పర్యవేక్షణ లో మేడూరి వెంకట అప్పలాచార్యులు రొంపిచర్ల కేశవాచార్యులు రొంపిచర్ల గోపాలచార్యులు కొల్లిపర వెంకట శివ వర ప్రసాద్, శ్రీనివాసుల విఖనస మూర్తి గూడా సాయి వెంకట్, భీమవరపు సురేష్ శర్మ సహకారం తో సుబ్రహ్మణ్య స్వామి వారికీ విశేష అభిషేకం, కావడి సేవ పుష్పయాగం సర్పసూక్త హోమము అత్యంత దివ్య వైభవం తో జరిగాయి. సుమారు 2000 మందికి అన్నసమారాధన జరిగింది.





# పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎన్

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి పట్టణం నార్త్ లో కోటి రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కె. వి. విద్యుత్ సబ్ స్టేషన్ లో 5 ఎం. వి. ఏ., పవర్ ట్రాన్స్ ఫార్మర్ మరియు క్రిస్టియన్ పాలెం, గాంధీ నగర్ లో 100 కె. వి. ఇంప్రూవ్మెంట్ ట్రాన్స్ ఫార్మర్ లను ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన



విద్యుత్తును అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు ఈ. ఈ. హరిబాబు, డి.ఈ.ఈ. ఆర్. మోహన్‌రావు, ఇంజనీర్లు చంద్రశేఖర్, శ్రీనివాసరావు, టిడిపి సీనియర్ నాయకులు మన్నం ప్రసాదు, కాట్రగడ్డ రమణయ్య, యడ్లపల్లి రామబ్రహ్మం, ముప్పూరి చలమయ్య, గంగాధర్, రాము, కోటి, నాగరాజు, టిడిపి నాయకులు మరియు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# రెండో రోజు నిలిచిన కనిగిరి పొగాకు వేలం కేంద్రం

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి లోని పొగాకు బోర్డు వేలం కేంద్రాన్ని రైతు సంఘం ఆధ్వర్యంలో రెండో రోజు కూడా నిలిపివేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకులు పిల్లి తిప్పారెడ్డి మాట్లాడుతూ పొగాకు బోర్డుపై అధికారులు జోక్యం చేసుకొని సమస్య పరిష్కరించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందిందించి మార్క్ ఫెడ్ ద్వారాలో గ్రేట్ పొగాకును కొనుగోలు చేయాలన్నారు. బోర్డు అధికారులు రైతు సంఘం నాయకులతో, రైతులతో జరిపిన చర్చలు కూడా విఫలమయ్యాయి. ఏడాది మొత్తం శ్రమించి పంట పండించినప్పటికీ గిట్టుబాటు ధరలేకపోవడంతో రైతులు అప్పులపాలు అవుతున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు మారంరెడ్డి వెంకట రెడ్డి, బాలు కోటేశ్వరరావు, సోమిరెడ్డి, రమణారెడ్డి, కుందురు రవీంద్ర పాల్గొన్నారు.



# అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేయాలి: ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని గ్రామాల సమగ్ర అభివృద్ధికి, సంక్షేమానికి అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు సమన్వయంగా కృషిచేయాలని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి వచ్చిన ఎమ్మెల్యే సరిపడా కోరంలేక సమావేశం వాయిదా పడటంతో అధికారులు, నాయకులతో గ్రామాల అభివృద్ధి ప్రణాళిక చేపడుతున్న పనులు సంక్షేమ పథకాలు అమలు గురించి సమీక్ష నిర్వహించారు. అనంతరం శాఖలవారీగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండలంలో ప్రభుత్వం నిర్మిస్తున్న భవనాల నిర్మాణం అదేవిధంగా పంచాయతీరాజ్ రహదారుల ప్రణాళిక ఇతర వసతులు తీసుకుంటున్న చర్యల గురించి పంచాయితీరాజ్ జెఇని అడగ్గా ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చినట్లు త్వరలోనే నిధులు మంజూరు చేస్తారని తెలిపారు. కందుల కొనుగోలుపై వ్యవసాయ అధికారిని అడిగారు. వైద్యఆరోగ్యశాఖపై సమీక్షలో మండలంలోని డిజిపేట ప్రాధమిక ఆరోగ్యకేంద్రం మంజూరైనట్లు నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించినట్లు వెంటనే స్థలాన్ని స్వాధీనం చేసుకుని ఆరోగ్యకేంద్ర భవనం పనులు ప్రారంభించాలని ప్రభుత్వ వైద్యాధికారికి సూచించి స్థలానికి రెవెన్యూ చర్యలు తీసుకోవాలని తహశీల్దారుకు ఎమ్మెల్యే తెలిపారు. ఆర్‌డబ్ల్యుయస్ శాఖకు సంబంధించి మండలంలో అవసరమైన గ్రామాల్లో ఆర్వోవాటర్ ప్లాంట్లు మంజూరుకు స్థలం, నీటివసతులు గురించి అవసరమైన ఆయా గ్రామాల్లో నాయకులను కలిసి మంజూరుకు ప్రతిపాదనలు ఇవ్వాలని ఆర్‌డబ్ల్యుయస్ ఏఇకి సూచించి అనంతరం మండలంలోని స్టోరేజ్ ట్యాంకు నిర్మాణానికి పెదగోగులపల్లె, కొండ బోయినపల్లె గ్రామాల్లో ప్రభుత్వభూమిని పరిశీలించినట్లు అనుకూలంగా ఉన్న ప్రాంతంలో ట్యాంక్ నిర్మిస్తామని రెవెన్యూవారు భూమిని కేటాయించాలని తెలుపగా పరిష్కరించాలని తహశీల్దారుకు ఎమ్మెల్యే తెలిపారు. ఈసందర్భంగా సిఎస్ పురం పట్టణంలో జాతీయరహదారుల రెండువైపుల జంక్షన్లకు అనుసంధానం చేస్తూ పట్టణంలో సిమెంట్ రహదారి డ్రైనేజీ కాలువలు నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో గ్రామాలకు అవసరమైన మౌళికవసతులు సమస్యల గురించి నాయకులు అధికారుల సమన్వయంతో ప్రతిపాదనలు చేసి ఇవ్వాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వీలున్నంతమేర అభివృద్ధి సంక్షేమానికి పనులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే నాయకులకు అధికారులకు తెలిపారు. ఈసమావేశంలో ఎమ్మెల్యే ఉగ్ర,మండల ప్రత్యేక అధికారి కె.శ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ హుస్సేన్, ఎంపిడిఒ బ్రహ్మయ్య, మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బి.వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, షీప్ సొసైటీ జిల్లాఅధ్యక్షుడు తోడేటి గోపి, ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీగిరిలో అభయాంజనేయ స్వామివారి ఆగమన ఆరాధనోత్సవాలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రీగిరిక్షేత్ర పాలకుడు అభయాంజనేయస్వామి వారి ఆగమన ఆరాధనోత్సవాలను జూలై 2 నుండి 4 వరకు శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, అర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సీవి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారి వెల్లడించారు. 2వ తేదీ బుధవారం ఉదయం 7గంటలకు అభయాం జనేయ స్వామి వారికి అభిషేకం, భక్తులచే 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ జరుగుతాయి, సాయంత్రం అభయాంజనేయ స్వామి వారికి అర్చన, 6.30లకు శ్రీవారికి ఊంజల సేవ, శ్రీ గిరీ దేవస్థానం ఆస్థాన సంగీత విద్వాంసులు వివిఎస్ వినోద్ కుమార్‌చే గాత్ర కచేరీ జరుగుతాయి. మూడో తేదీ గురువారం ఉదయం 9 గంటలకు హనుమత్ యాగం, పూర్ణాహుతి జరుగుతాయి. 4 తేదీ శుక్రవారం ఉదయం 6 గంటలకు శ్రీవారికి శుక్రవార అభిషేకం నిర్వహిస్తారు. 7గంటలకు మునుకుట్ల సుబ్రహ్మణ్య శాస్త్రిచే సుందర కాండ పారాయణ జరుగుతుంది. భక్తులు ఈ కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని శ్రీగిరి ధర్మకర్తలు కోరారు.



# పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన తహసీల్దార్ హుస్సేన్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సోమవారం మండల కేంద్రమైన సిఎస్ పురం,డిజిపేట,అంబవరం, రేగులచెలక, అయ్యలూరివారిపల్లె గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలు, డిజిపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం సన్నబియ్యం నాణ్యతను మండల తహశీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహశీల్దార్ పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్ల వివరాలు వసతులు కొత్తగా అవసరమైన పోలింగ్ కేంద్రాల గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిజిపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన సన్నబియ్యం నాణ్యతను పరిశీలించి విద్యార్థులకు ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం రుచికరమైన నాణ్యతగల భోజనం పెట్టాలని వంటశాల పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మండలంలో మైదుకూరు సింగరాయకొండ 167బి జాతీయ రహదారి నిర్మాణంలో కిష్టంనాయునిపల్లె, గణేశునిపల్లె గ్రామాల్లో స్థలాలు కట్టడాలు కోల్పోయిన భాదితులకు నష్ట పరిహారం అందించేలా చూస్తానని తహశీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ హుస్సేన్ వెంట రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ పద్మనాభం, మన్సూర్, వీఆర్వోలు షరీఫ్,శ్రీను, సర్వేయర్ గురుప్రసాద్, స్థానికులు పాల్గొన్నారు.

# ఉద్యోగ కాలంలో విశేష సేవలు అభినందనీయం: ఎస్పీ దామోదర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: పోలీసు శాఖలో విశేష సేవలు అందించి పదవీ విరమణ పొందిన కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్, ఇద్దరు ఎస్ఐలు ముగ్గురు ఏఎస్ఐలను సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలతో సత్కరించి, జ్ఞాపికలను బహుకరిస్తూ ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగానికి రిటైర్మెంట్ ఉన్నా, వ్యక్తిత్వానికి మాత్రం రిటైర్మెంట్ ఉండదన్నారు. సుదీర్ఘకాలం విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులు, కఠిన పరిస్థితులు ఎదుర్కొంటూ ఉద్యోగ బాధ్యతలను విజయవంతంగా పూర్తి చేయడం చాలా ఆనందదాయకమని తెలిపారు పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, డీసీఆర్బీ సీఐ దేవప్రభాకర్, సింగరాయకొండ సీఐ హాజరత్తయ్య, ఆర్ఐ సీతారామి రెడ్డి, ఎఆర్ఎస్సై తిరుపతి స్వామి, డిసిఆర్బీ ఎస్సై దేవకుమార్, వెంకటేశ్వర్లు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా రిటైర్మెంట్ వేడుకలు

ఉలవపాడు,మేజర్‌న్యూస్: స్థానిక జివిఎస్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న పి.రత్తమ్మ రిటైర్మెంట్ వేడుక సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస రావు, అధ్యాపకులు జి.గోపీ చంద్ ప్రకాష్, జ్యోతి, రఫీ, గంగాభవాని, హనుమంతరావు, సుబ్బాచారి, శ్రీనివాసులు, సుభాషిణి, మాధవరెడ్డి, మల్లికార్జున, వెంకటేశ్వర్లు, వల్లూరయ్య, అధ్యాపకేతర సిబ్బంది, గతంలో ఇదే కళాశాలలో ప్రిన్సిపాళ్లుగా పనిచేసిన నరసింహం, శంకరరెడ్డి, సయ్యద్ జిలానీ బాషా రత్తమ్మ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరత్నం పాల్గొన్నారు.




నేటి దినపత్రిక సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ఉద్యోగ విరమణ పొందిన సిబ్బందిని సన్మానించిన ఎస్పీ



సూర్యా ప్రతినిధి బాపట్ల: సుదీర్ఘకాలం పోలీస్ శాఖకు అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఉద్యోగ విరమణ పొందిన పోలీసులను కొనియాడారు. జూన్ 30న సోమవారం పదవీ విరమణ పొందిన నలుగురు పోలీసు సిబ్బందికి బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని సమావేశ హాలులో ఉద్యోగ విరమణ వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొని ఉద్యోగ విరమణ పొందిన వేటపాలెం ఏఎస్ఐ దొరపల్లి శామ్యూల్, బాపట్ల ఏఆర్ ఎస్సై గంగవరపు విల్సన్ ఇస్సాక్, బాపట్ల ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ఉచిపెట్ల వెంకటేశ్వర్లు, చీరాల వన్ టౌన్ హోంగార్డ్ జానకి రామయ్య లను సతీసమేతంగా ఘనంగా సన్మానించారు. దుశ్శాలువ కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపికలు అందజేసి ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు నేరుగా సేవలు అందించడం పోలీసు ఉద్యోగంలోనే జరుగుతుందన్నారు. అలాంటి ఉద్యోగంలో మనం చేరడం చాలా గొప్ప అదృష్టంగా భావించలన్నారు. పోలీసు ఉద్యోగం చాలా ఒత్తిడితో కూడుకుని ఉంటుందన్నారు. సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతయుతంగా విధులు నిర్వహించి, పోలీస్ శాఖకు విశేష సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందడం అభినందనీయమన్నారు. ఇటువంటి సుదీర్ఘ సేవల వెనుక కుటుంబ సభ్యుల సహకారం ఎంతో ఉంటుందన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరంగా గడపాలని, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఉద్యోగ విరమణ అనంతరం రావలసిన బెనిఫిట్స్ సకాలం లో అందేవిధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో ఏఆర్ డిఎస్పీ పి.విజయసారధి, వెల్ఫేయిర్ ఆర్.ఐ మౌలుద్దీన్, ఎమ్.టి ఆర్.ఐ శ్రీకాంత్ ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది, ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## భూమని మంతన్న పదవీ విరమణ

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్దదోర్నాలలో బొగ్గరపు సత్యమమ్మ కళ్యాణ మండపంలో ప్రభుత్వ గిరిజన యుపి ఆశ్రమ పాఠశాల - చిలకచర్ల (నందిగూడెం ) ప్రధానోపాధ్యాయుడు భూమని మంతన్న పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొని భూమని మంతన్న దంపతులను యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల ఏరువా మల్లికార్జున్ రెడ్డి, సీనియర్ నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి, మైనార్టీ నాయకులు ఎస్కే మాబు, దొడ్డ శేషాద్రి, చంటి, ఈదర మల్లయ్య, కొప్పుల సుబ్బారెడ్డి, తాటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులను పరిశీలించిన: ఎంపీడీవో



నిజాంపట్నం, మేజర్ న్యూస్: ఉపాధిహామీ పనులకు వచ్చేటప్పుడు పారా , పొలుగు, మరియు త్రాగునీరు, జాబ్ కార్డు, వెంట తీసుకురావాలని ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి సూచించారు. సోమవారం మండలంలోని బాబాజీ పాలెం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకలో పనిచేస్తున్న పనులను ఆమె పరిశీలించారు. మరియు అదే గ్రామపంచాయతీలో నిర్మాణంలో ఉండి ఆగిపోయిన ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ ను ఆమె పరిశీలించి మిగతా పనులు మొదలుపెట్టి పది రోజులలో పూర్తి చేయాలని సర్పంచ్ నజీర్ అహ్మద్ కు ఆదేశించారు. ఆమెవెంట ఎన్ ఆర్ జి ఎస్ సిబ్బంది ఉన్నారు.



## స్థానిక సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**- సిఐటియు జిల్లా నాయకులు రాయల మాలకొండయ్య**

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: స్థానిక సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూసోమవారం మొగులూరులో సోమనబోయిన బాల గురవమ్మ అధ్యక్షతన సిఐటియు సమావేశం జరిగినది. ఈ సమావేశానికి జిల్లా సిఐటియు నాయకులు రాయల మాలకొండయ్య హాజరై మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామంలో ఎస్సీ కాలనీ, బూడిద పాలెంకి మంచినీళ్లు అందకఇబ్బంది పడుతున్నారని, ఎన్టీఆర్ కాలనీలో పంచాయతీ కార్మికులు చెత్తను తీసివేయటం లేదని, హైస్కూల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజనకార్మికులకి ఆరు నెలల నుంచి బిల్లులు రావడం లేదని, పాఠశాల ఆయాలకు జీతాలు పెండింగ్ ఉన్నాయనిసమావేశం దృష్టికి తీసుకురావడం జరిగింది. సంబంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకొని ఎస్సీ కాలనీలో మంచినీళ్లు అందించాలని, ఎన్టీఆర్ కాలనీలో చెత్తను తొలగించాలని, రావలసిన పెండింగ్ బిల్లులు, జీతాలు వెంటనే విడుదల చేయాలని, వారన్నారు. స్కీం వర్కర్లు అయిన అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజన కార్మికులు, పాఠశాల ఆయాలు, ఈవోఏలు, తదితర రంగాల వారి డిమాండ్స పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 9న జరిగే దేశ వ్యాప్తసమ్మె కరపత్రాలు విడుదల చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వేమవరపు కరుణ, సోమన బోయిన రమణమ్మ, ఆవుల పవిత్ర, గుంటకాని మిరియమ్మ, డి.అనంతమ్మ, వి.రాజేశ్వరి, దేవి రెడ్డి నరసమ్మ, వి.మరియమ్మ, జి.అరుణ, టి.సుబ్బులు, గుంటగాని నాగమ్మ, ఎం.జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డు సమస్యకు పరిష్కారం: కమిషనర్ రవీంద్ర



అద్దంకి, మేజర్‌న్యూస్: అక్టోబరు రెండోతేదీ గాంధీ జయంతి నాటికి అద్దంకి కొండపై అనధికార డంపింగ్ లేకుండా చేసి సమస్యకు పూర్తి పరిష్కారం చూపుతామని పురపాలక కమిషనర్ డి.రవీంద్ర అన్నారు. పురపాలక సంఘ అత్యవసర సమావేశం సోమవారం సమావేశపు మందిరంలో జరి గింది. ఈ సమావేశానికి చైర్పర్సన్ ఎల్. ఎస్తేరమ్మ అధ్యక్షత వహించారు. ఉదయం 11: 21 గంటలకు ప్రారంభమైన సమావేశంలో 15 అంశాలను చదివి వినిపించగా సభ్యులు ఆమోదించినట్ల చైర్ పర్సన్ ప్రకటించారు. వైకాపాకు చెందిన ఒకటో వార్డు సభ్యులు కొత్తగొర్ల వెంకట సుబ్బారావు(బాలు) మాట్లాడుతూ మినీ బైపాస్ నిర్మాణం పీపీపీ విధానంలో చేపడుతున్నట్లు ప్రకటించారు కదా, దానికి అయ్యే వ్యయాన్ని తిరిగి ఎలా చెల్లిస్తారో తెలపాలన్నారు. కమిషనర్ బదులిస్తూ పీ3 విధానం ద్వారా రూ.15 కోట్లతో చేపట్టిన నిర్మాణం పూర్తి అయిన తరువాత సదరు నగదును పురపాలక సంఘం కంతుల వారీగా చెల్లించనున్నట్లు బదులిచ్చారు. అలాగే ఇటీవల పురపాలక సంఘానికి మంజూరు అయిన రూ. మూడు కోట్ల నిధులతో చేపట్టిన పనులను సంబంధిత గుత్తేదారు చేపట్టడంలో జాప్యం చేస్తున్నారని వైకాపాకు 20వ వార్డు కౌన్సిలర్ గుంజి కోటేశ్వరరావు ప్రశ్నించారు. ఇప్పటికే రూ.80లక్షలతో రెండు పనులను గుత్తేదారు చేపట్టారని, మిగిలన పనులు కూడా త్వరలోనే చేపడతారని కమిషనర్ బదులిచ్చారు. 15 అంశాలను 16 నిముషాల్లో చదివి వినిపించడం విశేషం. సమావేశంలో ఏఈ జీ. లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ బలరామిరెడ్డి, వైస్ చైర్మన్ కె అనంతలక్ష్మి తెదేపా, వైకాపా సభ్యులు పాల్గొన్నారు.



## కౌలు రైతులకు కార్డులు పంపిణీ

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: సోమవారం మండలంలోని మండల తహసిల్దార్ వి.వాసు అధ్యక్షతన కౌలు రైతుల కార్డుల గురించి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ వి.వాసు మాట్లాడు తూ ఈ సంవత్సరం వె లిగండ్ల మండలానికి 920 మంది కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు జారీ చేయవలెనని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేశారని, గ్రామ రెవిన్యూ అధికా రులు, గ్రామ వ్యవసాయ సహాయకులు గ్రామంలోని కౌలు రైతులకు మరియు భూ యజమానులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి తమ్మినేని శిల్ప మాట్లాడుతూ కౌలుకు పొలం తీసుకుని సాగు చేసేటువంటి రైతులు కౌలు కార్డు తీసుకోవడం వలన కలుగు ప్రయోజనాలను రైతులకు తెలియజేయాలని సూచించారు. దేవాదాయ భూములకు కూడా పంట సాగు పత్రాలు ఇవ్వవచ్చని, మండలంలోని కౌలుకు సాగు చేసేటువంటి రైతులందరూ నీ గ్రామ రెవెన్యూ అధికారి లేదా గ్రామ వ్యవసాయ సహాయకులు లేదా గ్రామ ఉద్యానవన సహాయకులను సంప్రదించి పంట సాగు పత్రం తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు గ్రామ వ్యవసాయ సహా యకులు, ఏఈఓలు ఎన్.పుల్లయ్య, బి.భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## చెంచులకు ధర్తి ఆబ భగీ దరి అభియోన్ పథకం అందేలా చూడాలి



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చింతల చెంచు గూడెం నందు ధర్తి ఆబ భగీ దరి అభియోన్ కార్యక్రమంలో రిషాబా చతుర్వేది ప్రాజెక్టు అధికారి ఎంఓటిఏ న్యూఢిల్లీ వారు ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధర్తి ఆబ భగీ దరి అభియోన్ ద్వారా 17 మంత్రిత్వ శాఖలతో ప్రవేశపెట్టిన పథకాలు చెంచులకు అందుతున్నాయా లేదా అనేది చెంచుల్ని అడిగి తెలుసుకోవడం జరిగినది. ఇంకా లబ్ధి పొందని లబ్ధిదారులను గుర్తించి వారికి అన్ని సౌకర్యాలు కలిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశిం చడం అయినది. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కె.వి.శివ ప్రసాద్, అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి సురేష్ కుమార్, డిటిడబ్ల్యూఓ వరలక్ష్మి, హౌసింగ్ డిఇ, ఎంపీడీవో ఎం.నాసర్ రెడ్డి, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ సాలమ్మ, ఆర్డబ్ల్యూసీ డాక్టర్ యజ్ఞం, హౌసింగ్ డిఈ సురేష్ బాబు, హౌసింగ్ ఏఈ బెల్లం శివ శంకర్, ఐటీడీఏ ఎన్ఆర్ఈజీఎస్ ప్రాజెక్ట్ మేనేజర్ కేజీ నాయక్, ఐటిడిఏ ఎన్ఆర్ఐజిఎస్ టెక్నికల్ సాంకేతిక సహాయ కులు షేక్.లాల అహ్మద్, పంచాయతీ కార్య దర్శి అర్జున్ సింగ్, సచివాలయం సిబ్బంది మొదలగువారు పాల్గొనడం జరిగినది. తదుపరి బలిజేపల్లిగూ డెం నందు మల్టీపర్పస్ సెంటర్ ను, హౌసింగ్‌ని విజిట్ చేయడం జరిగినది. వారితో పాటు హౌసింగ్ ఏఈ, డిఈ, ఐ టిడిఏ ఏఈ జయ రాజు అధికారులు పాల్గొనడం జరిగినది.




## సర్వసభ్య సమావేశం వాయిదా

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సోమవారం ఉదయం 11గంటలకు జరగవలసిన మండల సర్వసభ్య సమావేశం అవసరమైన ఎంపిటిసి సభ్యులు సమావేశానికి గైర్హాజరు కావడంతో సర్వసభ్య సమావేశం మంగళవారం రోజుకు వాయిదా వేసినట్లు ఎంపిడిఓ బ్రహ్మయ్య తెలిపారు. సర్వసభ్య సమావేశానికి మండలంలోని మొత్తం ఎంపిపి సహా 13మంది ఎంపిటిసిలు ఉండగా కేవలం మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు, టిడిపి ఎంపిటిసి బొమ్మనబోయిన వెంగయ్య మాత్రమే హాజరవడం కోరం లేక సమావేశం వాయిదా వేయడం చర్చనీయాంశంగా మారింది. ఈసందర్భంగా ఉదయం 11గంటలకు ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు కార్యాలయానికి వచ్చి ఎంపిటిసిల గురించి ఆరా తీయగా 12గంటల వరకు ఎంపిటిసిలు ఎవరూ రాకపోవడంతో సమావేశం వాయిదా వేస్తున్నట్లు ఎంపిడిఓ తెలిపారు. మండలంలో మొత్తం 13ఎంపిటిసిలు ఉండగా ఎంపిపి సహా వైసిపికి చెందిన ఎంపిటిసిలు 12మంది ఉండగా రాకపోవడం గమనార్హం.

## అలగాయపాలెంలో ఎస్సై మస్తాన్ షరీఫ్ పల్లెనిద్ర



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని రామాయపట్నం కోస్టల్ సెక్యూరిటీ ఎస్ఐ షేక్ మస్తాన్ షరీఫ్ ఆధ్వర్యంలో అలగా యపాలెం గ్రామంలో సోమవారం పల్లె నిద్ర చేసి గ్రామస్తులతో సమావే శమై సముద్ర తీర ప్రాంత గ్రామాల్లో కొత్త వ్యక్తుల కదలికలు గమనిస్తూ ఉండాలని, అనుమానాస్పద సమాచారం తెలిస్తే వెంటనే టోల్ ఫ్రీ 1093కి రామాయపట్నం మెరైన్ పోలీస్ స్టేషన్‌కు తెలపాలని ఆయన చెప్పారు. దేశ భద్రత దృష్ట్యా సముద్రం మార్గం ద్వారా మన దేశంలోకి టెర్రరిస్టులు, ఉగ్రవా దులు అక్రమ రవాణా చట్ట వ్యతిరేక కార్యక్రమా లు జరుగకుండా నివారించడానికి, మత్స్యకా రులు సహకరించాలని ఎస్ఐ తెలిపారు. ఎస్ఐతోపాటు కానిస్టేబుల్ రాజేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఓ గొప్ప ఉపాధ్యాయునికి విద్యార్థులే సజీవ సర్టిఫికెట్

- మెడబలిమి రామస్వామి సేవలకు గుర్తింపు
- పదవీవిరమణ సభలో డిప్యూటీ డిఈఓ శ్రీనివాసులురెడ్డి



పామూరు, మేజర్‌న్యూస్: ఒక్కో విద్యార్థి జీవితాన్ని ప్రభావితం చేయగల శక్తి ఉపాధ్యాయునికి ఉందని అలాంటి అంకితభావంతో 33 ఏళ్ల విద్యారంగానికి నిస్వార్థంగా సేవలందించిన మెడబలిమి రామస్వామి నిజంగా అభినందనీయం అని ఆయన లాంటి ఉపాధ్యాయులు విద్యా వ్యవస్థను నిలబెడతారు అని డిప్యూటీ డీఈఓ ఎం. శ్రీనివాసులు రెడ్డి అన్నారు. పామూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన పదవీ విరమణ సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సుదీర్ఘ కాలంగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా, రెండు సంవత్సరాలపాటు ప్రధానోపాధ్యాయుడిగా విద్యాసేవలందించిన రామస్వామిని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యా కమిటీలు, స్థానిక ప్రజాప్రతినిధులు సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఇఓలు కరుణ కుమారి, యు.నారాయణరెడ్డి, డి.రామిరెడ్డి, జి.సంజీవి, మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం పూలహారాలు, శాలువాలతో రామస్వామి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలు పాఠశాలలో గడపడం అనేది ఒక అనుభూతి. ఈ వేదికపై నన్ను గౌరవించిన ప్రతిఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి, మెడబలిమి ముసలయ్య, జొన్నలగడ్డ గోవిందయ్య, రహిమాన్, నూనె ప్రసాద్, విద్యా కమిటీ చైర్మన్ గుత్తి కొండలరావు, మాజీ చైర్మన్ ఓగూరు ఏడుకొండలు, బసవయ్య, బొచ్చు మాల్యాద్రి, గుత్తి రమణయ్య, టీడీపీ నాయకుడు మితికల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధవరంలో బిజెపి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం



కొనకనమిట్ల, మేజర్ న్యూస్: నరేంద్ర మోడీ పాలన 11 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆదివారం సాయంత్రం మండలంలోని సిద్దవరం గ్రామంలో బిజెపి నాయకులు మొక్కలు నాటారు.అనంతరం కార్యకర్తలతో సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు పథకాలు అందిస్తూ జన రంజక పాలన చేస్తున్నారని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ బలోపేతానికి నాయకులు గ్రామస్థాయి నుండి కష్టపడి పని చేయాలన్నారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సింగం శ్రీనివాసులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిరసనగుండ్ల శ్రీనివాస్, జిల్లా కన్వీనర్ నరాల శ్రీనివాసరెడ్డి, మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి సరోజినీ దేవి, జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, మార్కాపురం నియోజకవర్గ కన్వీనర్ పీవీ కృష్ణారావు, జిల్లా ఉపాధ్యక్షులు మాకినేని అమరసింహ, మాజీ మండల అధ్యక్షులు కిలారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పశు, జీవరైతుల సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పశుపోషకులు, గొర్రెల, మేకల పెంపకం దార్ల సంక్షేమాభివృద్ధికి రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి అన్నివర్గాల ప్రజల సంక్షేమానికి కృషిచేస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, జిల్లా షీప్ సొసైటీ అధ్యక్షుడు తోడేటిగోపి అన్నారు. సోమవారం మండలంలోని డిజిపేట పంచాయతీ బోడావులదిన్నె గ్రామంలో జీవాలకు నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజల సంక్షేమం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు అన్నారు. అదేవిధంగా జీవాలకు నట్టల నివారణకు ముందుగానే మందులు పంపిణీచేసి అవసరమైన అన్ని చర్యలు తీసుకునేలా పశువైద్యసిబ్బందిని గ్రామాల్లో అందుబాటులో ఉంచి జీవాలు వ్యాధులబారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు రాష్ట్రాభివృద్ధి ప్రజా సంక్షేమం లక్ష్యంగా టిడిపి కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు జీవాల పెంపకందార్లు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ షేక్ మునీర్, బొమ్మనబోయిన వెంగయ్య, తోడేటి గోపి, బొబ్బూరి రమేష్, స్థానిక జీవాల పెంపకందార్లు, పశువైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లు ఏర్పాటు ఉపసంహరించాలి

**స్మార్ట్ మీటర్లు ఏర్పాటు నిరసిస్తూ విద్యుత్ భవన్ వద్ద సిపిఎం ధర్నా**



ఒంగోలు, మేజర్‌న్యూస్: వినియోగదారులకు ఉరితాడుగా పరిణమించే విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు ప్రక్రియను తక్షణమే రద్దు చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. సోమవారం నాడు సిపిఎం ఒంగోలు నగర కమిటి ఆధ్వర్యంలో స్థానిక రాంనగర్‌లోని విద్యుత్ భవన్ వద్ద స్మార్ట్ మీటర్ల ఏర్పాటు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టారు. పార్టీ నగర కమిటీ సభ్యులు జి. రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి చీకటి శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రజలు ఎటువంటి దరఖాస్తు చేయకుండానే, ప్రజామోదం లేకుండానే గత ప్రభుత్వం అదానితో కుదుర్చుకున్న లోపాయికారి ఒప్పందం ప్రకారం పాత మీటర్లు తొలగించి స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు విమర్శించారు. అనంతరం స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, విద్యుత్ అదనపు చార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సంతకాలు సేకరించిన లేఖను రాష్ట్ర ముఖ్యమంత్రికి పంపించాలని విద్యుత్ ఎస్సీ కట్టా వెంకటేశ్వర్లుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బివిరావు, జి. శేషయ్య, ఆర్. శ్రీనివాసరావు, సిహెచ్ రాంబాబు, టి. భక్తసింగ్ రాజు, పీరు, భాను, భావనారాయణ, రామకృష్ణ, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పెరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘ కార్యాలయం ప్రారంభం



పంగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యుల అభివృద్ధి కోసం మండల నూతన విశ్వ బ్రాహ్మణ సంఘం కృషి చేయాలని సింగరకొండ విశ్వబ్రాహ్మణ సంఘం అన్నదాన సత్ర అధ్యక్షులు దంతనాల కనక రత్నాచారి అన్నారు. పంగులూరులో విశ్వబ్రాహ్మణ సంఘం కార్యాలయం ప్రారంభం ముఖ్య అతిథులుగా సింగరకొండ విశ్వబ్రాహ్మణ సంఘం అన్నదాన సత్ర అధ్యక్షులు దంతనాల కరకరత్నచారి, మచ్చ శేషాచారి, గుంటుపల్లి చందు, జిల్లా కన్వీనర్ కొండిపత్తి రాజశేఖర్ లు రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు.మండల వ్యవస్థాపక అధ్యక్షులు చేబ్రోలు రవిచంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు పూసపాటి సాంబశివరావు, జిల్లా యువజన సంఘం నాయకులు కోళ్ళపూడి సురేష్‌బాబు, మండల ఉపాధ్యక్షులు కందుకూరి మల్లికార్జున చారి, రావినూతల శ్రీనివాస్, కోటపాటి శ్రీనివాసరావు, మురికిపూడి ఓంకారశర్మ, మేడూరి శివరాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో రెండు పోలింగ్ స్టేషన్ల ప్రతిపాదన

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని నెహ్రూ నగర్ కాలనీ నందు నూతనంగా పోలింగ్ స్టేషన్ ఏర్పాటుకు పరిశీలించేందుకు అద్దంకి నియోజకవర్గ ఈ ఆర్ ఓ విజయ జ్యోతి కుమారి పరిశీలించినట్లు తాసిల్దార్ కే.రవిబాబు తెలిపారు అదేవిధంగా గురిజేపల్లి గ్రామంలో పోలింగ్‌స్టేషన్ 60 నందు 1200 మంది దాటినందువల్ల మధు పోలింగ్ స్టేషన్ ఏర్పాటుకు పరిశీలన చేసినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో డిటి రాఘవరావు గ్రామస్తులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.





## ఆరేళ్ళలోపు పిల్లలు అంగన్వాడీ కేంద్రంలో ఉండేలా చూడాలి




కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని గురువాజిపేట-2 అంగనవాడి కేంద్రంలో సోమవారం గురువాజీపేట సెక్టార్ సమావేశం ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం.వి.ఎస్ పార్వతి అధ్యక్షతన జరిగింది. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని 3-6 సంవత్సరాల పిల్లలందరూ అంగనవాడి కేంద్రంలో ఉండేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. గర్భవతులు, బాలింతలు, ఎంటిఎఫ్ పిల్లలకు ముఖ ఆధారిత గుర్తింపు (ఎఫ్ఆర్ఎస్)ను 100శాతం యాప్‌లో చేసి టిహెచ్ఆర్ ఇవ్వవ లెనని, ప్రీస్కూల్ హాజరును రెండు యాప్‌లలో 10 గంటల లోపు పూర్తి చేయాలని అన్నారు. కార్యకర్తల విధులను, సమయానుకూలంగా చేయవలసిన పనులను గూర్చి వివ రించారు. బంగారు బాల్యం యాప్ ఆధారిత సర్వే చేసే ఎమ్మెస్కేలకు మీరు సహ కరించాలని, పిల్లలందరికీ ఆధార్ తీయించుటకు కృషి చేయాలన్నారు. తదుపరి నెలసరి నివేదికలను పరిశీలించి, పూర్తి చేయించి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం బి.సుజాత, గ్రామ పెద్దలు, పిల్లలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఠా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: ముఠా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు పీసీ కేశవరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కనిగిరి ముఠా కార్మికులు ఆయన ఆధ్వర్యంలో తహసిల్దార్ ఏవి రవిశంకర్‌ను కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ ముఠా కార్మికులకు రిక్షా స్టాండ్ ఏర్పాటు చేయడంతో పాటు గుర్తింపు కార్డులు అందజేయాలని కోరారు. ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ.పదిలక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. అర్హులైన వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు. కార్మికుల హక్కులను నిర్వీర్యం చేసే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 9న జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేంద్రబాబు, ఎస్కే కాజా రహమతుల్లా, ఆర్.మాల్యాద్రి, టీ.ముసలయ్య, జి.సుబ్బారావు, వి.రసూల్, సిహెచ్ వి.వసంత్, వి.రామిరెడ్డి, ఎం.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా వైద్యశాలను సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సోమవారం సందర్శించారు. వైద్యశాలలోని వార్డులను సందర్శించి రోగులతో మాట్లాడి ప్రభుత్వాసుపత్రిలోని సౌకర్యాలు, సిబ్బంది పనితీరుపై అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని సూచించారు.



## అర్జీదారులకు సత్వర న్యాయం జరగాలి

### 'మీకోసం'లో జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించే అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని మీకోసం సమావేశ హాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా తోపాటు జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, ఎస్.డి.సీలు కుమార్, శ్రీధర్, జాన్సన్, పార్ధసారధిలు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారులు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా నాణ్యమైన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీ కోసం కార్యక్రమంనకు సంబంధించి ఆన్ లైన్‌లో వచ్చే అర్జీలను సంబంధిత శాఖల హెచ్.ఓ.డిలు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అర్జీదారులకు నిర్ణీత గడువులోగా నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మచ్చలేని నాయకుడు మాల్యాద్రిచౌదరి

### బిఎంసి జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు

### ఆశయాల బాటలో కుమారుడు నరసింహారావు



పామూరు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ పామూరు మండలానికి మరుపురాని సేవలందించిన నేత బొల్లా మాల్యాద్రి చౌదరి 63వ జయంతిని పురస్కరించుకుని నేడు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రజల మనిషిగా, నాయకుడిగా ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన బొల్లా మాల్యాద్రి చౌదరి జయంతి వేడుకలు నేడు ఘనంగా జరగనున్నట్లు ఆయన బామర్ది టీడీపీ పామూరు మండల అధ్యక్షుడు పూవ్వాడి వెంకటేశ్వర్లు తెలిపారు.పార్టీ కార్యకర్తలకు భరోసాగా కష్టకాలంలో నేనున్నాను అనే మాటతో ధైర్యం కలిగించిన మాల్యాద్రి నాయకత్వం గుర్తు చేసుకుంటూ ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ఆయన జెడ్పీటీసీగా ఉన్నప్పుడు పామూరు మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు పునాది వేసిన ఘనత ఆయనదేనని కొనియాడారు.వైసీపీలో ఉన్న సమయంలోనూ నిజానికి కట్టుబడి ఎమ్మెల్యేను ఎదిరించిన ధీరుడు బొల్లా మాల్యాద్రి. వైసీపీ విధానాలు ప్రజా వ్యతిరేకంగా ఉన్నాయని గమనించి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకొని పార్టీకి జీవితాన్నే అంకితం చేశారు. ప్రజల కోసం పని చేయాలనే తపనతో సాగిన ఆయన ప్రస్థానం కార్యకర్తల గుండెల్లో నిలిచిపోయింది. ఆయన ఇకలేరన్న బాధ ప్రతి కార్యకర్త గుండెను తాకుతూనే ఉంది.తండ్రి ఆశయాలను కొనసాగించేందుకు ఆయన కుమారుడు బొల్లా నరసింహారావు ప్రస్తుతం లక్ష్మీనరసాపురం ఎంపీటీసీ సభ్యుడిగా సేవలందిస్తూ తండ్రి విధానాలనే తన మార్గంగా తీసుకొని ముందుకు సాగుతున్నాడు. యువతలో చైతన్యం నూరిపోస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.జయంతి సందర్భంగా నేడు ఉదయం 10.30 గంటలకు టిడిపి కార్యాలయంలో కేక్ కటింగ్, అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో పండ్లు, బ్రెడ్ పంపిణీ, రాత్రి అనాథ బాలబాలికల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు టిడిపి నేతలు తెలిపారు. టిడిపి, జనసేన, బిజెపి నేతలు, మహిళా శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## రైజ్ రీడింగ్ రూమ్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి





### ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల, షేక్ రియాజ్, కంది రవిశంకర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు నగరంలో రైజ్ రీడింగ్ రూము ఏర్పాటు చేయడం సుభపరిణామం అని శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. సోమవారం నగర పరిధిలోని మంగమూరు రోడ్డు హైవే మీద ఒంగోలు నియోజకవర్గ జనసేన యువ నాయకులు అరిగ శివ నూతనంగా ఏర్పాటు చేసిన రైజ్ రీడింగ్ రూమ్‌ను జనసేన పార్టీ అధ్యక్షులు, లైవ్ స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ ఛైర్మన్ షేక్ రియాజ్, రవిశంకర్ గ్రూప్ అధినేత, జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్‌తో కలిసి శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ ప్రారంభించారు. ముందుగా అతిథులకు నిర్వహకులు సాదర స్వాగతం పలికారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ మంచి ఆలోచనతో రైజ్‌రీడింగ్ రూము ఒంగోలులో ఏర్పాటుచేయడం సుభపరిణామం. పోటీ పరీక్షలు వ్రాసే వారికి ఎంతగానో ఉపయోగపడుతోంది. భవిష్యత్తులో కూడా మంచి ఆలోచనలతో ముందుకెళ్లాలని, ఇంకా వ్యాపార రంగంలో పురోగతి సాధించాలని ఆకాంక్షించారు. కార్పొరేట్లు శ్రీను, కిట్టు, టిడిపి నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## అగ్ని కుల క్షత్రియలకు అండగా ఉంటా

### ఎమ్మెల్యే దామచర్లను కలిసిన అగ్ని కుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు



ఒంగోలు, మేజర్‌న్యూస్: అగ్ని కుల క్షత్రియులకు అండగా ఉంటామని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. సోమవారం నగరంలోని టిడిపి కార్యాలయం లో శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌ను అగ్ని కుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు మర్యాదపూర్వకంగా కలిశారు. చైర్మన్ పాపారావు మాట్లాడుతూ ప్రభుత్వం అగ్నికుల క్షత్రియులకు ప్రభుత్వం ఇస్తున్న పథకాలను పూర్తిస్థాయిలో అందే విధంగా చర్యలు తీసుకోవాలని దామచర్లను కోరారు. అంతేకాకుండా కొత్త కూరగాయలు మార్కెట్ పక్కన ఉన్న చాపల మార్కెట్లో వ్యాపారం చేసుకుంటున్న వారికి పన్ను అద్దె విషయంలో రాయితీ కల్పించాలని తెలిపారు. అందు స్పందించిన స్థానిక శాసనసభ్యులు జనార్ధన్ మాట్లాడుతూ టిడిపికి బీసీల వెన్నెముకని వారిఅభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో జనసేన జిల్లా అధ్యక్షుడు రియాజ్, స్థానిక నాయకులు కోకిలగడ్డ సముద్రాల వర్మ, గ్రాండ్ రెస్టారెంట్ నిర్వాహకులు రంగారావు, నాయుడు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## 'సుపరిపాలనకు తొలి ఏడాది' కరపత్రాలను ఆవిష్కరించిన ఎరిక్షన్‌బాబు

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ఇంటింటికి తెలియజేయాలని పార్టీ శ్రేణులకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు పిలుపునిచ్చారు. యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సూపరిపాలనకు తొలి ఏడాది కరపత్రాలను సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం తొలి ఏడాదిలో చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా ఒక్క యర్రగొండపాలెం నియోజకవర్గంలో రూ.125 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులను చేపట్టామని, త్వరలోనే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. తొలి ఏడాదిలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, ప్రజలకు అందిన సంక్షేమాన్ని ఇంటింటికి చేరవేయాలని పార్టీ శ్రేణులను కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.





ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో కమిటీ హాల్‌లో 'స్మార్ట్ సిటీస్ మిషన్' అనే అంశంపై గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖా ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఇతర కమిటీ సభ్యులు

# పిసిసిఎన్ డిటిపై ప్రజల్లో అవగాహన పెంచాలి




చీరాల, మేజర్‌న్యూస్: ఆడ భ్రూణహత్యలను నివారించడానికి, లింగ నిష్పత్తిని సమతుల్యం చేయడానికి రూపొందించబడిన పిసిసిఎన్ డిటి చట్టం 1994లో రూపొండించండింది అని ఈ చట్టం గర్భధారణకు ముందు లేదా తర్వాత లింగ నిర్ధారణను నిషేధిస్తుంది కావున ఈ విషయాన్ని ఆశ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లి అవగాహన కల్పించాలని ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు అన్నారు. సోమవారంస్థానిక చీరాల ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం పిసిపిఎన్ డిటి సబ్ డిస్టిక్ మల్టీ మెంబర్ అప్రాక్రియేటివ్, సబ్ డిస్టిక్ అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ఆర్డీవో టీ.చంద్రశేఖర్ నాయుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగ నిర్ధారణపై నిషేధం విధించిన పిసిపిఎన్ డిటి చట్టాన్ని కఠినంగా అమలు చేయాలన్నారు. గ్రామీణ స్థాయిలో ఎఎన్ఎంలు, ఆశ వర్కర్ల ద్వారా ప్రజలకు చట్టంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది అన్నారు. లింగ నిర్ధారణ జరిపే స్కానింగ్ సెంటర్లను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలి అని పేర్కొన్నారు. మహిళల రక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆడశిశువు జన్మించిన తర్వాత మళ్ళీ గర్భం దాల్చిన మహిళలపై అధికంగా దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ప్రతి స్కాన్ సెంటర్ పిసిపిఎన్ డిటి నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ సమావేశంలో సబ్ డిస్టిక్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ డాక్టర్ రత్న మన్మోహన్, డాక్టర్ సుభాషిని (పీడియాట్రిషన్), డాక్టర్ షణ్ముఖ (క్రైనకాలజిస్టు), డాక్టర్ యాకోబు, డాక్టర్ బ్రహ్మం, సీఐ సుబ్బారావు, ఎన్.జి.ఓ ప్రతినిధులు డాక్టర్ విజయ్ కుమార్, రాజా సాల్మన్, సుభాషిని, డిప్యూటీ డిమో మరియమ్మ, హెచ్.ఈ అరుణ తదితరులు పాల్గొన్నారు.



## రహదారులకు ఇరువైపుల చెట్ల తొలగింపు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: తర్లుపాడు మండల కేంద్రం నుండి తుమ్మల చెరువు వెళ్లే రహదారి ముల్లకంపలతో ఇరువైపులా అల్లుకొని ఉంది. ప్రతి నిత్యం ఈ దారిలో ఎంతోమంది ప్రయాణిస్తున్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో ప్రసిద్ధి గాంచిన తుమ్మలచెరువు గ్రామంలో గల ఈద్గా వద్దకు మొహరం నాడు వేల సంఖ్యలో వస్తుంటారు మొహరం కూడా దగ్గరలో ఉండటంతో దారిన వెళ్లే ప్రయాణికులు భక్తులు ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు చిల్లచెట్లను సేవా దృక్పథంలో ఎప్పుడు ముందు ఉండే కశెట్టి జగన్ చెట్లను తొలగించారు. వాహనాలు దగ్గరకు వచ్చేదాకా ఎదురుగా ఏమి వచ్చేది కనబడక ఎన్నో ప్రమాదాలు జరిగాయని గ్రహించిన జగన్నాధపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సామాజిక కార్యకర్త అయినటువంటి కశ్శెట్టి జగన్ బాబు నాకెందుకులే అనుకోకుండా సామాజిక బాధ్యతగా తన సొంత నిధులతో జెసిబి సహాయంతో ఎనిమిది కిలోమీటర్ల మేర రోడ్డుకి ఇరువైపులా ఉన్న చిల్లకంపను తొలగించడం జరిగినది. ఎవరో వస్తారు, ఏదో చేస్తారని ఎదురు చూడకుండా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తమ వంతు సహకారంతో ఇలాంటి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలని జగన్ బాబు కోరారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నటువంటి జగన్‌ని పలువురు అభినందించారు



## కాలువలోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

టంగుటూరు, మేజర్‌న్యూస్: టంగుటూరు మండలం ఎం.నిడమనూరు గ్రామం సమీపంలో సోమవారం ఒంగోలు నుండి పొందూరు వస్తున్న ఆర్టీసీ బస్సు సైడ్ కాలువలో బోల్తా పడిన సంఘటన చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం ఒంగోలు నుండి మండలంలోని పొందూరు గ్రామానికి ప్రయాణికులతో బయలుదేరిన ఆర్టీసీ బస్సు ఎం.నిడమనూరు దాటిన తర్వాత ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం వలన సైడ్ కాలువలోకి బస్సు బోల్తా పడిపోయింది. ఈ సంఘటనలో బస్సులో ప్రయాణికులు ఆందోళనతో అరుపులు, కేకలతో బెంబేలెత్తిపోయారు. అయితే ప్రయాణికుల అదృష్టవశాత్తు కొంతమంది ప్రయాణికులకు స్వల్ప గాయాలు కాగా మిగతా ప్రయాణికులు క్షేమంగా ఉన్నారు. వాహనాల రద్దీకి తగ్గట్టు రోడ్డు వెడల్పు లేనందున ఇలాంటి ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని సిపిఎం మండల కన్వీనర్ వి మోజెస్ తెలిపారు. పొందూరు నుండి రెండు కిలోమీటర్ల వద్ద ఉన్న కోమటికుంట కోసుకొని కారు రోడ్డు వరకు వచ్చినట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో వాహనాలు ఎదురుపడితే కుంటలో పడే ప్రమాదం ఉందని అందువలన అధికారులు పరిశీలించి, వెంటనే స్పందించి ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని మోజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## టిడిపి మండల పార్టీ అధ్యక్షునిగా డి.వెంకటేశ్వరరావు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం టిడిపి మండల పార్టీ నూతన అధ్యక్షునిగా దండుప్రోలు వెంకటేశ్వరరావు (డివిఆర్) నియమితులయ్యారు. ఈయన నియమకాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సమక్షంలో సోమవారం రేపల్లె పార్టీ కార్యాలయంలో ప్రకటించారు. గతంలో నిజాంపట్నం మండల పార్టీ అధ్యక్షుడిగా సేవలందించిన ఓగిబోయిన వెంకటి యాదవ్ కి కూచినపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి దక్కటంతో నిజాంపట్నం మండలంలోని కొత్తపాలెం గ్రామానికి చెందిన దండుప్రోలు వెంకటేశ్వరరావు (డివిఆర్) కు మండల పార్టీ పగ్గాలు అప్పజెప్పారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు డి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఎంత బాధ్యత నాపై పెట్టినందుకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వారి సోదరుడు శివప్రసాద్ కి ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని మండల కమిటీల నుండి, గ్రామ కమిటీ నాయకులు కార్యకర్తలను కలుపుకుంటూ పార్టీని మరింత బలోపేతం చేసి శక్తి వంచన లేకుండా పార్టీకి మరింత సేవలందిస్తానన్నారు. నూతన అధ్యక్షుడు వెంకటేశ్వరరావు కి పూలదండలు, దుశాల్వాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన అనగాని శివప్రసాద్, ఓ గిబోయిన వెంకట్ యాదవ్, నల్లపాటి ఎల్లయ్య, నాయకులు కార్యకర్తలు ఉన్నారు. అలాగే నూతన అధ్యక్షునిగా నియమితులైన డి. వెంకటేశ్వరరావు(డివిఆర్) కి జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, మరియు ఫైబర్ బోట్ యూనియన్ అధ్యక్షులు నాయుడు గోపి, మండలంలోని నాయకులు, కార్యకర్తలు, శుభాకాంక్షలు తెలిపారు.



## మహిళా సర్పంచులు సమర్థంగా పని చేయాలి: ఎంపిడివో

అద్దంకి, మేజర్‌న్యూస్: మహిళా సాధికారత సాధించేందుకు మహిళా సర్పంచులు సమర్థంగా పని చేయాలని ఎంపీడీవో బి. సింగయ్య అన్నారు. అద్దంకి మండల పరిషత్ కార్యాలయం వద్ద అద్దంకి నియోజకవర్గంలోని అద్దంకి, బల్లికురవ, సంతమాగులూరు, కొరిశపాడు, జే.పంగులూరు మండలాలతో పాటు మార్టూరు మండలంతో కలిపి 65 మంది మహిళా సర్పంచులకు మూడురోజుల శిక్షణా శిబిరం సోమవారం ప్రారంభమైంది. తొలిరోజు కార్యక్రమాల్లో భాగంగా ముందుగా గాంధీజీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాల వద్ద నివాళులు అర్పించారు. అనంతరం వారినుద్దేశించి ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామపంచాయతీల సమగ్రాభివృద్ధి సాధించాలంటే పూర్తిస్థాయి నిర్ణయాధికారం మహిళలే కలిగి ఉండాలన్నారు. ఇతరులపై ఆధారపడటం, వారి అడుగుజాడల్లో నడవడం ద్వారా సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. ఇలాంటి వాటిని అధిగమించేందుకు, పరిపాలనా నైపుణ్యాలను మెరుగు పరచుకునేందుకు రాజకీయ పరమైన హక్కులపై మరింత అవగాహన కల్పించేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ బాధితులకు మెరుగైన వైద్యసేవలు



మార్టూరు, మేజర్‌న్యూస్: హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు, సెక్స్ వర్కర్స్‌కు మెరుగైన వైద్య సేవలు అందించాలని జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఎవల్యూషన్ టీం లీడర్ కె.ఎన్.వి వర్ధన్, సిహెచ్ వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడుకునే విధంగా చూడాలని ప్రతి మూడు నెలలకి ఆరు నెలలకి చేసే రక్త పరీక్షలను క్రమం తప్పకుండా జరిగే విధంగా చూడాలని పేర్కొన్నారు. జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశాల మేరకు సోమవారం హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టిఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్‌తో కలిసి మార్టూరులోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను టీం సభ్యులు సందర్శించి స్థానిక కమ్యూనిటీహెల్త్ సెంటర్ వైద్యాధికారి సిహెచ్ అశోకవర్ధ రెడ్డిని కలిసి మండలంలోని హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు పొందుతున్న వైద్య సేవలు ఎవరైనా హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు మధ్యలో మందులు ఆపేసినట్లయితే తిరిగి వారికి మందులు అందిస్తుంది లేని విషయాలు ఐసిటిసి సేవలు ఏ.ఆర్‌టి ద్వారా అందిస్తున్న సేవలు కొత్తగా హెచ్ఐవి ఎయిడ్స్ కేసులు ఎన్ని నమోదు అవుతున్నాయి. కౌన్సిలర్ శానం శ్రీనివాసరావు ఐసిటిసిఎల్‌టి వసంతతో కలిసి వివరాలు తెలుసుకున్నారు. వీరు వెంట హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.వి.సాగర్, మార్టూరు హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఔట్రిచ్ వర్కర్లు ఎం.సామ్రాజ్యం, కే.దుర్గ, పిఈలు రమ్య, మంగా తదితరులు పాల్గొన్నారు.

## మండల టిడిపి అధ్యక్షులుగా తాతా ఏడుకొండలు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండల తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులుగా తాతా ఏడుకొండలు, ప్రధాన కార్యదర్శిగా దివి శ్రీనివాసరావు, మండల తెలుగు యువత అధ్యక్షులుగా అలుమోలు దుర్గారెడ్డి, తెలుగు రైతు అధ్యక్షులుగా కోడే ముక్తేశ్వరరావు, బీసీ సెల్ అధ్యక్షులుగా బట్టు సుధాకర్, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా వేము రాజేష్, ఎస్టి సెల్ అధ్యక్షులుగా కొమరగిరి వెంకటేశ్వరరావు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులుగా షేక్ కరిమిళ్ళను రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు, రాష్ట రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ నియమించారు. నూతన బాధ్యతలు చేపట్టిన అధ్యక్షులకు మంత్రి అనగాని సత్యప్రసాద్, అనగాని శివప్రసాద్, జి శ్రీనివాసరావు, కేసన రామకృష్ణ, పూషాడపు కుమారస్వామి, ఎం ఆర్ కె మూర్తి, మల్లాది రామకృష్ణ, దివి రాంబాబు, కందుల వెంకటేశ్వరరావు, ఊచ ప్రసాద్, మండవ తాతాజీ, వి శ్రీనివాసరావు, నాగుల నరేంద్ర, పులి కొండలు, ఉయ్యూరు శివకృష్ణ, లచ్చి రామారావు, సొంటి కోటయ్య, రావూరి అప్పయ్య, వీరంకి వెంకట శివ, పేరం శంకర్ బాబు, నాగుల పున్నారావు, బలగాని సుబ్బారావు, ఈ ఊరి దుర్గాప్రసాద్, ఈ ఊరి కృష్ణారావు, వై కోటయ్య స్వామి, దాసరి రమణ మాస్టర్, పి శ్రీనివాస్ రెడ్డి, చిరంజీవి రెడ్డి, రాధాకృష్ణ యాదవ్ లు వారికి అభినందనలు తెలియజేశారు.

## తెలుగు యువత ప్రధాన కార్యదర్శిగా ముత్తిరెడ్డి



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె నియోజకవర్గం రూరల్ మండలం తెలుగు యువత తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గా ముత్తిరెడ్డి నవీన్ ను నియమించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ తెలుగు యువత ఆధ్వర్యంలో ప్రతి గ్రామాలలోని యువతను ప్రోత్సహిస్తూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు పార్టీ కార్యక్రమాలను ప్రతి గ్రామంలో చేరవేస్తూ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు. పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్నికైన నవీన్ కు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆయన సోదరులు అనగాని శివప్రసాద్ రూరల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రేపల్లె రామాంజనేయులు కృష్ణ పశ్చిమ డెల్టా నీటి సంఘాల చైర్మన్ పంతాని మురళీధరరావు చెన్నుపల్లి వారి పాలెం గ్రామ సర్పంచ్ ముత్తిరెడ్డి జయరామయ్య తదితరులు అభినందనలు తెలిపారు.


## ఏసీబీ అధికారులకు పట్టుబడిన దేవాదాయ శాఖ అధికారి



కొల్లూరు, మేజర్‌న్యూస్: ఆలయ దుకాణాల రెన్యువల్ కోసం లక్ష రూపాయలు లంచం డిమాండ్ చేసిన నాగి శెట్టి శ్రీనివాసరావు వంకాయల వెంకట సాయి అనే వ్యక్తి నుంచి 60 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న గుంటూరు ఏసీబీ అధికారి ముత్తే మహేంద్ర. దేవాదాయ శాఖ అధికారి నాగి శెట్టి శ్రీనివాసరావు నుంచి డబ్బు స్వాధీనం చేసుకొని విచారణ చేస్తున్న అధికారులు.

# తెలుగుదేశం పార్టీ పట్టణ మండల అధ్యక్షులు నియామకం

రేపల్లె, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ రేపల్లె పట్టణ అధ్యక్షులుగా మేక రామకృష్ణ రూరల్ మండల అధ్యక్షులుగా రేపల్లె రామాంజనేయులు చెరుకుపల్లి మండల అధ్యక్షులుగా తాత ఏడుకొ ండలు నిజాంపట్నం మండల అధ్యక్షులుగా దండు ప్రోలు వెంకటేశ్వరరావు (డి.వి.ఆర్) నగరం మండల అధ్యక్షులులుగా చింతల సుబ్బారావులను తెలుగుదేశం పార్టీ అధిష్టానం నియమించారు. వీరిని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్ర సాద్ అభినందించారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మనసులను గెలుచు కుందన్నారు. గత ప్రభుత్వం ప్రజా పాలనను పక్కన పెట్టి కక్ష సాధింపు చర్యకు పూనుకుందని నేటి ప్రభు త్వం అభివృద్ధి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు.







రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సారధ్యంలో రేపల్లె నియోజ కవర్గం అభివృద్ధి పనులలో దూసుకుపోతుందని ఇప్పటికే నియోజక వర్గాన్ని 500 కోట్ల రూపాయ లతో అభివృద్ధి చేశారని ఇక రానున్న నాలుగు సంవత్సరాలలో వేలకోట్లు హెచ్చించి ప్రజా సమస్య లను పరిష్కరించి నియోజకవర్గాన్ని మరింత అభివృ ద్ధి పథంలో నడుపుతారని అలాంటి మంచి మనిషి మంత్రి అన గాని సారాధ్యంలో అధ్యక్షలుగా బాధ్యత లు చేపట్టడం ఎంతో ఆనందంగా ఉందని వారు తెలిపారు.




## సామాజిక బాధ్యతగా రక్తదానం

**- మెఘా ఇంజనీరింగ్ కంపెనీ ఏజీఎం సుబ్బనాయుడు.**

అద్దంకి, మేజర్‌న్యూస్: సామాజిక బాధ్యతగా సిబ్బందిచే రక్తదానం జరిపించినట్లు మెఘా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ ఏజీఎం సుబ్బనాయుడు అన్నారు. కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ పీ. వీ. కృష్ణారెడ్డి 56వ పుట్టినరోజు సందర్భంగా నల్లవాగు సమీపంలోని క్యాంప్ కార్యాలయం వద్ద 40 మంది సిబ్బంది రక్తదానం చేశారు.ఒంగోలుకు చెందిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బాధ్యులు శ్రీనివాస్ నేతృత్వంలో సిబ్బందికి ముందుగా రక్తపరీక్షలు నిర్వహించి అనంతరం అర్హులైన వారి నుంచి రక్తం సేకరించారు. ఈసందర్భంగా ఏజీఎం మాట్లాడుతూ సామాజిక బాధ్యతలో భాగంగా ఇప్పటికే అద్దంకి పట్టణానికి చెందిన కాలువ కట్టబాదితులు నివాసస్థలాల వద్ద చదును చేశామన్నారు. ఎంతోమంది రక్తం అవసరమైన వారికి ఉపయుక్తంగా ఉంటుందని ఇలాంటి సేవాకార్యక్రమాలు జరిపించినట్లు చెప్పారు. ప్రతి ఏటా రక్తదానం నిర్వహిస్తుంటామని, అద్దంకి ప్రాంతంలో ఇదే తొలిసారి అని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు. డాక్టర్ ఖాజావలి, మెఘా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## వైష్ణవి సూపర్ మార్కెట్ ప్రారంభం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం బస్ స్టాండ్ వెనుక వైపున వైష్ణవి సూపర్ మార్కెట్ బాపట్ల ఆడిటర్ బాలాజీ ప్రారంభించారు.సూపర్ మార్కెట్ ద్వారా వినియోగదారులకు నాణ్యమైన సరుకులు మెరుగైన సేవలు అందించాలన్నారు.ఈ సందర్భంగా పలువురు నిర్వాహకులు అవుతా నారపరెడ్డి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లు పఠాన్ అహ్మద్ బాష,మంతెన భాస్కరరాజు, బుద్ధాం క్షత్రియ సేవా సంఘం మాజీ సెక్రటరీ మంతెన సీతారామరాజు,మోహిద్దీన్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.



## పోస్టుమాన్ శంకరయ్య సేవలు అభినందనీయం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: పోస్టుమాన్‌గా 42 సంవత్సరాల పాటు కర్లపాలెం ప్రజలకు పోస్టల్ సేవలు అభినందనీయమని పోస్టల్ శాఖ బాపట్ల ఏ ఎస్ పి నాగమల్లేశ్వరరావు అన్నారు.కర్లపాలెం పోస్ట్ ఆఫిస్ లో శంకరయ్య పదవి విరమణ సందర్భంగా శంకరయ్య పద్మలను పూలమాలలు ,శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పోస్ట్ మాస్టర్లు కుమారస్వామి, రాంబాబు, వెంకటేశ్వరరావు,సురేష్, వర్మ,జాలాది మస్తాన్,షేక్ ఆశిబి, ముద్దుల రమేష్,రామారావు,రవి, కమళాకారరావు,ఉప్పిరెట్ల నరసింహారావు, షేక్ కరిముల్లా, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## నోట్ పుస్తకాలు పంపిణీ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి మండలంలోని మోడల్ ప్రైమరీ స్కూల్ రంగ సాయిపురం నందు విద్యార్థులకు కాఫీ పుస్తకాలు, నోట్ పుస్తకాలు, పలకలు, పెన్నులు, పెన్సిల్స్ హెడ్మాస్టర్ పల్లె స్వర్ణ శ్రీ మరియు ఎస్ఎంసి చైర్మన్ గండి అనూష సమక్షంలో ఎంఈఓ-1 డివిఎల్ నరసిం హారావు గారు మరియు ఎంఈఓ-2 కొల్లా శివాజీ గారిచే అందజేయడం అయినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పివిఎన్ మాధవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ ఏలూరి



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ ఏకగ్రీవంగా ఎన్నికైన నేపథ్యంలో, బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ఆయనను ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు.. అనంతరం డాక్టర్ ఏలూరి మాట్లాడుతూ.. పీవీఎన్ మాధవ్ గారు ఓ నిబద్ధత కలిగిన నాయకుడు అన్నారు.. వారి తండ్రిగారు గారు రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం గల నేత అని.. తన తండ్రి వారసత్వంగా వచ్చిన విలువలను మాధవ్ గారు కూడా కొనసాగిస్తున్నారని అన్నారు. పార్టీ పట్ల మాధవ్ కున్న అంకిత భావం వారి నాయకత్వంలో స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. శాసన మండలిలో బీజేపీ వాయిస్‌గా ఎంతో ప్రభావవంతంగా వ్యవహరించారని తెలిపారు, నేషనల్ మీడియాలో బీజేపీ విధానాలను విశ్లేషణాత్మకంగా ప్రజల్లోకి తీసుకెళ్లిన నాయకుడు రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపడుతుండడం ప్రతి కార్యకర్తకు గర్వకారణం అన్నారు.. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఏపీ అభివృద్ధి పథంలో సాగుతోందని.. రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు కల్పిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మోదీ గారికి. విజన్ కలిగిన మాధవ్ తోడవ్వడం మంచి పరిణామమని అన్నారు. మాధవ్ గారి నాయకత్వంలో ఏపీలో బీజేపీ పటిష్ట స్థితికి చేరుకుంటుందని డాక్టర్ ఏలూరి ఆశాభావం వ్యక్తంచేశారు.. అలాగే తాజా మాజీ అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి గారు కూడా పార్టీని సమర్ధవంతంగా నడిపించారని కొనియాడారు.. వారి నాయకత్వంలో బీజేపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని గుర్తుచేసారు. అంతకుముందు అధ్యక్షుడు సోము వీర్రాజు కూడా పార్టీని బలోపేతం చేసేందుకు ఎంతగానో కృషి చేశారని తెలిపారు.






**సంతనూతలపాడులో ఆర్య వైశ్య ప్రముఖులు జలదంకి వెంకట కృష్ణారావు 37 సంవత్సరాలు లస్కర్‌గా నాగార్జున కుడి కాలువ పని చేసి పదవీ విరమణ సందర్బంగా మాజీ మంత్రి వర్యులు శిద్దా రాఘవరావు, యవనేత శిద్దా సుధీర్ కుమార్ కార్యక్రమంలో పాల్గొని కృష్ణారావు గారికి శాలువాతో ఘనంగా సత్కారించారు.**

**- మేజర్‌న్యూస్, సంతనూతలపాడు**



## ఆక్రమణకు గురైన బండ్ల బాట ఇప్పించాలని తాసీల్దార్‌కు వినతి

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: త్రిపురాంతకం మండలంలోని రాజుపాలెం గ్రామంలో అక్రమణకు గురైన బండ్ల బాటను ఇప్పించాలని తహసీల్దార్ శ్రీనివాస్‌కు రాజుపాలెం ప్రజలు వినతి పత్రం అందించారు. ఈ వినతి పత్రం అందజేత కార్యక్రమం సోమవారం యస్సి కాలనీ వాసులు నిర్వహించారు.వారు మాట్లాడుతూ రాజుపాలెం యస్సి కాలనీ అనుకోని పాత రాజుపాలెం వరకు పూర్వం బండి బాట కలదు.ఆ బండి బాటను ఆ గ్రామానికి చెందిన ఆ బండి బాట పక్కన పొలం వున్నా వ్యక్తులు ఆక్రమించారాని తెలిపారు. వారు ఆక్రమణ చేయడం వలన గ్రామంలోని ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఇప్పటికై అధికారులు స్పందించి ప్రజా అవసరాలకి ఉపయోగ్గపడే బడ్ల దారిని ఇప్పించవలసినది అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, ప్రజలు వున్నారు.

## పుల్లలచెరువు పాస్టర్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షునిగా లక్షణ్



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎలక్షన్ బాబు ఆధ్వర్యంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సొసైటీ అధ్యక్షునిగా చేదురి లక్ష్మయ్యను ఎన్నుకోవడం జరిగింది. ఆయన అధ్యక్షతన ఐదు మండలాల పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులను నియమించారు. అందులో భాగంగా పుల్లలచెరువు మండల పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షునిగా బడిపాటి లక్ష్మణ్ ని నియమించారు. పుల్లలచెరువు మండల పాస్టర్స్ వెల్ఫేర్ అధ్యక్షునిగా తనను నియమించినందుకు నియోజకవర్గ ఇన్చార్జి కి అలాగే నియోజకవర్గ అధ్యక్షుడు చేదురు లక్ష్మయ్యకి కృతజ్ఞతలు తెలిపాడు. అధ్యక్షునిగా నియమితుడైన లక్ష్మణ్ ను పుల్లలచెరువు మండలం పాస్టర్లు రావూరి ఆనందరావు, బందెల కృపారావు, బంక అబ్రహా ము, వీరదాసు సామేలు, మరియబాబు, దర్శి జాన్ సుం దర్, బందెల పేతురు, బందెల శ్రీనివాసరావు అభినందించారు.

## 100 ఏళ్లు పూర్తి చేసుకున్న 'వీర రాఘవయ్య'కు సన్మానం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి పట్టణంలో 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న రిటైర్డ్ ఉపాధ్యాయుడు వేమూరి వీర రాఘవయ్యను సోమవారం చీమకుర్తి మండల పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వేమూరి రాఘవయ్య మాట్లాడుతూ ఆరోగ్య సూత్రాలు, నియమాలు, ఆహార అలవాట్లు వల్లే తాను నూరు సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగిందని తెలిపారు. సన్మాన కార్యక్రమంలో చీమ కుర్తి మండల పెన్షనర్లు సంఘం అధ్యక్షులు మర్రి లక్ష్మీనారాయణ, సెక్రెటరీ బండ్ల డేవిడ్, సంఘ సభ్యులు ఆజాద్, ఉప్పుతోళ్ల నారాయణ, గోపి, వెంకటరావు, ఖాదర్ వలీ, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బాధితుల్లో ఆనందం నింపాలి

-జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పోలీసు అధికారులకు ఆదేశం
-పోలీస్ 'మీకోసం'కు 83 ఫిర్యాదులు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజా ఫిర్యాదుల పట్ల ప్రత్యేక చొరవ తీసుకోని సమస్యలను పరిష్కారించాలని జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్‌కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి 83 ఫిర్యాదులు అందాయి. జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదిదారులు స్వేచ్ఛాయుత వాతావరణంలో వారి సమస్యలను ధైర్యంగా ఎస్పీకి విన్నవించుకున్నారు. ఫిర్యాదుదారుల అర్జీలను స్వీకరించి, వారితో ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యల పూర్వాపరా లను అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. వచ్చిన ఆయా ఫిర్యాదులపై ఎస్పీ సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి ఫిర్యాదు దారులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. ఈ ప్రజా సమస్యల పరి ష్కార వేదిక కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, డీటీసి ఇన్స్పెక్టర్ షమీముల్లా, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్ధన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభాకర్‌రావు ఉద్యోగ సేవలు స్ఫూర్తిదాయకం : వినుకొండ రాజారావు




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈరోజుల్లో ఆహార కల్తీ నిరోధకానికి చిత్తశుద్ధితో 27 సంవత్సరాలుగా వివిధ రకాల క్యాడర్‌లలో విధులు నిర్వహిస్తూ నేడు అసిస్టెంట్ ఫుడ్ కంట్రోల్‌గా ఎటువంటి రిమార్క్ లేకుండా ఉద్యోగ విరమణ చేయడం అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ ఐపిఎం ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు కొనియాడారు. సోమవారం నగరంలోని పద్మాలయ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఉద్యోగ విరమణ కార్యక్రమానికి జాయింట్ కంట్రోలర్ నూతలపాటి పూర్ణచంద్రరావు అధ్యక్షత వహించారు. ఈ సమాజం నాకేం చేసింది కాదు నేను ఈ సమాజానికి ఏం చేశాను అనే సూక్తిని తీసుకొని ముందుకు వెళుతున్న ప్రభాకర్ రావు సమాజానికి స్ఫూర్తిని పూర్ణచంద్రరావు కొనియాడారు.

కార్యక్రమానికి పలువురు నేతలు, అధికారులు అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ బోర్లా శ్రీనివాసరావు, నెల్లూరు ఏఎఫ్ సి. వెంకటేశ్వరరావు, చిత్తూరు జిల్లా ఎఎఫ్ సి. సప్ప శ్రీనివాసరావు, మాజీ ఎఎఫ్‌సి విశ్వనాథ రెడ్డి, తెలం గాణ డిప్యూటీ మాజీ ఫుడ్ కంట్రోలర్ విజయకుమార్, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఆనందరావు, మాజీ ఏఎఫ్‌సి మొహమాటం శ్రీనివాసరావు, మాజీ ఎఎఫ్‌సి బాలాజీ, మాజీ డిఎఫ్‌సి, రామకృష్ణ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఐపీఎం సీనియర్ ఉద్యోగి సంగయ్య, ఫుడ్ సేఫ్టీ ట్రైనర్ కే.ప్రవీణ్‌కుమార్, ఐపియం ఉద్యోగుల సంఘంనాయకులు శివకుమార్, కె. శ్రీనివాసరావు, యం.వెంకటేశ్వరరావు, వెంకటేశ్వర రెడ్డి, పవన్, అనిల్, సత్యనారాయణ, సూపరిం టెండెంట్ రవి కుమార్, నాగేశ్వరరావు, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు నరసింహులు, సుబ్బారావు, గోపాలకృష్ణ, జగదీష్, ప్రణీత్, తదితరులు పాల్గొని ప్రభాకర్ రావు సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానించారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



నాగులుప్పలపాడు,మేజర్‌న్యూస్: మారెళ్ళ విజయలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా మారెళ్ళ విజయలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ అధినేత మారెళ్ళ శ్రీనివాసరావు, నాగులుప్పలపాడు మండల తహసీల్దారు ప్రవీణ్ కుమార్ తో కలిసి సుమారు 200 మంది విద్యార్థులకు బి.నిడమానూరు గ్రామంలోని 4-సెకండరీ స్కూల్స్‌లోని విద్యార్థులందరికి రూ.50,000ల విలువచేసే నోట్ పుస్తకాలు అందించారు. విద్యార్థులందరూ మారెళ్ళ శ్రీనివాసరావుకి కృతజ్ఞతలు తెలియచేశారు. మండల తహసిల్దార్ మారెళ్ళ శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలో చేస్తున్న మంచి పనులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షులు నలమలపు అంకిరెడ్డి, ఇసకా శ్రీనివాసరెడ్డి, బి.శ్రీనివాసరావు, ఎల్.విజయ్, మణికంఠ, రాగయ్య, వెంకటరెడ్డి, గారపాటి హనుమంతరావు, శంకర్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి: ఎస్ఐ




హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గ్రామ పంచాయితీల నందు గొడవలు పడి కొట్లాటలు, ఇతర కేసులు పెట్టుకుని ఉన్నవారందరికీ ఈ నెల 5వ తేదీ కనిగిరిలోని కోర్టు నందు లోక్ అదాలత్ నిర్వహించును. ఈ అవకాశాన్ని బాధితులు అదరూ సద్వినియోగం చేసుకొని కేసులు రాజీ పడవలసిందిగా హనుమంతుని పాడు ఎస్సై కే.మాధవరావు తెలిపారు. సోమవారం ఇరు వర్గాలను పిలిసి రాజీ పడేందుకు సహకరించమని కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. చిన్నచిన్న కేసుల వలన కుటుంబాలలో సమస్యలు పెరిగి ఆ ప్రభావం చిన్నపిల్ల విద్యపై ప్రభావం చూపుతుందని ప్రతి ఒక్కరు ఆలోచించి ఒక మెట్టు కిందికి దిగి కేసులను పరిష్కరించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, బాధితులు పాల్గొన్నారు.

# ఇంటర్ బోర్డుకు వన్నె తెచ్చిన మహోన్నత వ్యక్తి యర్రయ్య

- ఉద్యోగ విరమణలో వినుకొండ రాజరావు -



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఇంటర్ బోర్డుకు వన్నెతెచ్చిన మహోన్నత వ్యక్తి యర్రయ్య అని గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు కొనియడారు. ప్రభుత్వ విధి నిర్వహణలో అలసత్వం ఎరుగని వ్యక్తిగా ఇంటర్మీడియట్ వ్యవస్థలో ప్రత్యేకత సంపాదించుకొని 30 సంవత్సరాల పాటు విధి నిర్వహణలో అంచలంచెలుగా ఎదుగుతూ లెక్చరర్ గాను, ప్రిన్సిపల్ గాను, బాపట్ల ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారిగా విధులు నిర్వహిస్తూ నేడు ఉద్యోగ విరమణ ఘనంగా జరిగింది. గుంటూరు పట్టణంలో బల్లమూడి గార్డెన్స్‌లో జరిగిన కార్యక్రమంలో జడ్.యస్ రామచంద్రరావు గుంటూరు రిటైర్డ్ ఆర్ ఐ.ఓ అధ్యక్షత వహించిన కార్యక్రమానికి గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ యర్రయ్య నిబద్ధతతో క్రమశిక్షణతో కూడిన ఇంటర్మీడియట్ విద్య పేద పిల్లలకు అందించడంలో తనదైన శైలిలో కృషి చేశారని అలాగే తోటి ఉద్యోగుల హక్కుల కోసం నిరంతరం శ్రమిస్తూ తన యొక్క ఉద్యోగ జీవితాన్ని సంపూర్ణం చేసుకోవడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఇంటర్మీడియట్ బోర్డ్ వి.వి సుబ్బారావు, గుంటూరు ఆర్.ఐ.ఓ శ్రీమతే జి. సునీత,మాజీ ఆర్ ఐ.ఓ కోటేశ్వరరావు, మాజీ ఆర్వో మనోహర బాబు,బి.వెంకటేశ్వర్ల, సిహెచ్ రామారావు, డాక్టర్ శనక్కాయలు ఉదయ భాస్కర్, తదితరులు యర్రయ్య గారి సేవలను కొనియాడుతూ ఘనంగా యర్రయ్య, హేమలత (వెన్నెల) దంపతులను ఘనంగా సన్మానించారు.

# అర్హులందరికీ పింఛన్ అందజేయాలి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని 23 పంచా యతీల పరిధిలో నేడు పింఛన్ పంపిణీ కార్యక్ర మం గ్రామపార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో పంపిణీ చేయాలని మండల పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వృద్ధులకు పింఛను పంపిణీ కార్యక్రమాన్ని కనిగిరి నియోజకవర్గం భగీరథుడు మన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలో ప్రతి గ్రామంలో ఒకటో తేదీ పింఛన్ పండగ వాతావరణంలా పంపిణీ చేయాలని తెలియజేశారు.

# ప్రాథమిక హక్కుల పరిరక్షణ ప్రభుత్వ ధ్యేయం



కొమరోలు, మేజర్‌న్యూస్: ప్రాథమిక హక్కుల పరిరక్షణ ధ్యేయంగా ప్రభుత్వం ప్రతినెల చివరి రోజున రాజ్యాంగం ద్వారా బడుగు బలహీన వర్గాలకు కల్పించిన ప్రాథమిక హక్కులను అవగాహన కల్పించడం, సమస్యలపై ప్రజల నుండి గ్రీవెన్స్ స్వీకరించడం వాటిని పరిష్కరించడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తుందని సోమవారం రెడ్డిచర్ల పంచాయతీ పోసుపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య, ఎస్సై నాగరాజు, ఎంఈఓ వెంకటరత్నంలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ ఉమాదేవి అధ్యక్షత వహించారు. అనంతరం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న అధికారులు మాట్లాడుతూ ప్రధానంగా ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు చెందిన కాలనీలలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయటం అసమానతలను తొలగించడానికి రాజ్యాంగంలో కలిపించిన సమానత్వపు హక్కును పరిరక్షించే దానికి ధనికులు పేదలు ఉన్నవాళ్లు లేనివాళ్లు ఇలాంటి భేదాలు లేకుండా చూడటానికే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది దేవా నాయక్, వీఆర్వో నారాయణ, పోలీస్ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.